


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 452 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 21 జూన్ 2025 | వెల : 4/-




# అరెస్ట్ చేద్దామా... వద్దా?

## మధనంలో రేవంత్ సర్కార్



- కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం
- ఇప్పటికే రెండు సార్లు విచారణకు హాజరైన కేటీఆర్
- అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం వాస్తవం.
- 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం

హైదరాబాద్

ఫార్ములా ఈ రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ రెండోసారి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించింది. కేటీఆర్ అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లే అన్న ప్రచారం తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా సాగుతోంది. అయితే ఇది కాంగ్రెస్ కుట్రలో భాగమని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా బీఆర్ఎస్ పార్టీ చెబుతుంటే; అవినీతిని వెలికి తీసి, పారదర్శక ప్రభుత్వం తమదని, అందులో భాగమే ఈ విచారణలని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. అయితే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ లాభనష్టాలను అంచనా వేసుకునే ఏ పనైనా చేస్తాయన్నది మాత్రం - మిగతా3లో

# సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా!

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం
- 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు.



హైదరాబాద్

సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. సన్ ఫ్లవర్ కొనుగోలు పూర్తయి - మిగతా3లో



## ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం

- ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారు
- రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణం
- ప్రజాసేవ చేయకపోతే ప్రశాంతంగా పడుకోలేను: మోదీ
- ఎన్డీయే హయాంలోనే బిహార్ అభివృద్ధి దిశగా సాగుతోంది
- "బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ.

## ఎవరికోసమో తెలంగాణ హక్కులు

# వదులుకోం

- కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది
- సీఎం రేవంత్‌రెడ్డి
- గతంలో ఏపీకి అన్ని హక్కులు రాసిచ్చారు
- తాము ఎవరితో వివాదాలు కోరుకోవడం లేదు
- కేబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తాం
- నీళ్లు, నిధుల పేరిట మోసపూరిత సెంటిమెంట్‌ని గతంలో బీఆర్ఎస్ నేతలు అడ్డుపెట్టుకున్నారు



ఢిల్లీ

గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాము ఎవరితో వివాదాలు కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. జూన్ 23వ తేదీ తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతుందని... ఈ భేటీలో చర్చించిన తర్వాత చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తామని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణని ఏపీ మొదట ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించడమే తమ అభ్యంతరమని తెలిపారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని - మిగతా3లో



## ఆంగ్లం సిగ్గుచేటు కాదు.. విద్యార్థుల అభివృద్ధికి ఊతం

- ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష నేర్చుకోవాలి
- భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదు
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

# కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక వచ్చాక స్పందిస్తా



- కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం
- డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తాం
- న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయి
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్

కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆయనకు సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే - మిగతా3లో



## ఎయిర్‌స్పేస్ తెరిచిన ఇరాన్

- ఢిల్లీకి రానున్న 1,000 మంది భారతీయ విద్యార్థులు
- శుక్రవారం అర్ధరాత్రి చేరిన తొలివిమానం
- ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేత

# ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం



**పాట్నా:** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోని నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు.

**పేదలకు మరిన్ని ఇళ్లు**

పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యోగీ సర్కార్ లిస్ట్ మామూలుగా లేదే



**లక్నో :** 2017లో బీజేపీ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చింది. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఉత్తరప్రదేశ్ అంతటా పోలీసు ఎన్‌కౌంటర్లలో గణనీయమైన పెరుగుదల ఉందని ఇటీవలి డేటా వెల్లడిస్తోంది. ఈ ఆపరేషన్లలో అనేక మంది నేరస్థులు హతమయ్యారు. అలాగే వేల సంఖ్యలో పలువురు గాయపడ్డారు. అయితే తాజాగా మొట్ట మొదటిసారి ఉత్తరప్రదేశ్ పోలీసులు గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర నేర నిరోధక కార్యకలాపాలపై సమగ్ర డేటాను విడుదల చేశారు.యాక్టింగ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) రాజీవ్ కృష్ణ విడుదల చేసిన డేటా ప్రకారం.. 2017 నుంచి 2024 మధ్య పోలీసు ఎన్‌కౌంటర్లలో మొత్తం 234 మంది కరడుగట్టిన నేరస్థులు హతమయ్యారు. అదనంగా ఈ ఘర్షణల్లో 9,202 మంది నేరస్థులు గాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నేరాలకు వ్యతిరేకంగా కఠినమైన జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేసింది. గత ఎనిమిది సంవత్సరాలలో ఉత్తరప్రదేశ్ అంతటా 14,741 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. ఈ ఆపరేషన్లలో 30,293 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. అయితే ఎన్‌కౌంటర్ ఆపరేషన్స్ సమయంలో పోలీసులు కూడా మరణించారు. విధి నిర్వహణలో నేరస్థులతో పోరాడుతున్నప్పుడు 18 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే 1,700 మంది పోలీసులు గాయపడ్డారు.డేటా ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చూసుకుంటే మీరట్ జోన్‌లో అత్యధికంగా ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. మొత్తం 4,183 ఆపరేషన్లలో 7,871 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు. 2,839 మంది గాయపడ్డారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో 77 మంది భయంకరమైన నేరస్థులు మరణించారు. అలాగే ఇద్దరు పోలీసులు వీరమరణం పొందగా, 452 మంది గాయపడ్డారు. వారణాసిలో1,041 ఎన్‌కౌంటర్‌లలో 2,009 మంది నేరస్థులను అరెస్టు చేశారు. 605 మంది గాయపడ్డారు, 26 మంది మరణించారు. 96 మంది పోలీసు అధికారులు గాయపడ్డారు. అలాగే ఆగ్రా జోన్‌లో 2,288 ఎన్‌కౌంటర్ సంఘటనలు జరిగాయి. దీని ఫలితంగా 5,496 మంది నేరస్థులు అరెస్టు అయ్యారు, 715 మంది గాయపడ్డారు. 19 మంది మరణించారు. ఎన్‌కౌంటర్ సమయంలో 56 మంది పోలీసులు కూడా గాయపడ్డారు.

# మేం నీళ్లెందుకు ఇవ్వాలి? కెనాల్ ప్లాన్‌ను వ్యతిరేకించిన ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు అనుసంధానించే కెనాల్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యతిరేకించారు. మొదట తమ జలాలను తాము వాడుకోవాలని, జమ్మూలో కరవు తరహా పరిస్థితి ఉందని, తామెందుకు పంజాబ్‌కు జలాలు పంపాలని ఆయన ప్రశ్నించారు. సింధు జాలాల వ్యవస్థ నుంచి జమ్మూకశ్మీర్ షేర్‌లోని మిగులు జలాలను పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌కు మళ్లించేందుకు 113 కిలోమీటర్ల కెనాల్ ప్రాజెక్టుకు ప్లాన్ జరుగుతోంది. దీనిపై ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, సింధు జలాల ఒప్పందం కింద పంజాబ్ ఇప్పటికే జలాలు పొందుతోందని చెప్పారు. 'మాకు అవసరమైతే వాళ్లు నీళ్లిస్తారా?' అని ప్రశ్నించారు. పఠాన్‌కోటలో షాపుర్‌కండి ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి 45 ఏళ్లుగా పంజాబ్, జమ్మూకశ్మీర్ ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతోంది. 1979లో రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినా కేంద్రం మధ్యవర్తిత్వంలో 2018లోనే ఇది కార్యరూపం దాల్చింది. పాత వివాదాన్ని ఒమర్ అబ్దుల్లా ప్రస్తావిస్తూ, సింధు జలాల ఒప్పందం కింద ఇప్పటికే పంజాబ్‌కు నీళ్లందుతున్నాయని, మాకు అవసరమైనప్పుడు వాళ్లు నీళ్లిస్తారా అని ప్రశ్నించారు. తమను చాలా ఏళ్లుగా కంటతడిపెట్టేలా వాళ్లు (పంజాబ్) చేశారని, ఇప్పుడు ముందుగా మేము జలాలు వాడుకుని, ఇతరుల గురించి ఆలోచిస్తామని చెప్పారు. కాగా, సింధు జలాల ఒప్పందం కింద పాకిస్థాన్‌కు ఉద్దేశించిన జలాలను పంజాబ్, రాజస్థాన్, హర్యానాకు మళ్లించాలని కేంద్రం నిర్ణయించినట్టు పలు మీడియాలో ఇటీవల కథనాలు వచ్చాయి. ఈ నిర్ణయాన్ని యుద్ధప్రాతిపదికన అమలు చేసేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై జలశక్తి మంత్రి ఇప్పటికే దృష్టి సారించారని చెబుతున్నారు. పాకిస్థాన్‌కు వెళ్లే చుక్కనీరు కూడా వృథా కారాదని మంత్రిత్వ శాఖ పట్టుదలగా ఉందని చెబుతున్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై కఠిన చర్యల్లో భాగంగా సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది.

# 'మరో లిబియా' కావద్దనే..! ట్రంప్ వెనకడుగుకు కారణం ఇదేనా?



**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో అగ్రరాజ్యం జోక్యం చేసుకోవడంపై చర్చ జరుగుతున్న వేళ.. రెండు వారాల్లోపు అధ్యక్షుడు దీనిపై నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ నుంచి కీలక ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే విషయంలో డొనాల్డ్ ట్రంప్ (%ణశీఱుశ్రీ ్ఘతీబఎజూ%) ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ తాము రంగంలోకి దిగితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని.. ఇరాన్ కూడా మరో లిబియా మాదిరిగా మారవచ్చనే ఆందోళన ట్రంప్ వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఆఫ్రికా దేశమైన లిబియాలో పాలన మార్పునకు మద్దతిచ్చిన అమెరికా గతంలో సైనిక చర్య చేపట్టింది. దీంతో 2011లో గడాఫీ ప్రభుత్వం అంతమైంది. కానీ, అప్పటి నుంచి లిబియా అంతర్యుద్ధంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో ఒకవేళ ఇరాన్ యుద్ధంలోనూ జోక్యం చేసుకొని సుప్రీం లీడర్ ఖమేనీని తప్పిస్తే పరిస్థితులు తీవ్ర గందరగోళంగా మారుతాయని ట్రంప్ ఆలోచిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్ మరో లిబియాగా మారొద్దని అధ్యక్షుడు కోరుకుంటున్నారని, అలా జరిగితే దీర్ఘకాలం అనిశ్చితికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు అధ్యక్షుడి సన్నిహిత వర్గాలు చెప్పినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ ఇటీవల దాడులు మొదలుపెట్టకముందే ఇరాన్ పరిస్థితిపై ట్రంప్ చాలా ఆందోళన వ్యక్తం చేశారని సమాచారం. అంతేకాదు.. అఫ్గానిస్థాన్, ఇరాక్‌ల ప్రస్తావన తెచ్చిన ఆయన.. అమెరికా సైనిక చర్యతో ఈ రెండు దేశాలు దీర్ఘకాలంగా అస్థిరత్వాన్ని ఎదుర్కొంటున్నట్లు చెప్పినట్లు తెలిసింది. ఒకవేళ ఇరాన్‌పై దాడులు చేసినా.. అణుకేంద్రాలపై గగనతల దాడులు పరిమిత స్థాయిలోనే ఉండవచ్చని ట్రంప్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ అమెరికా దాడుల్లో ఇరాన్ ప్రభుత్వం కూలిపోతే ట్రంప్ యంత్రాంగాన్ని నిందించవద్దని వైట్‌హౌస్ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ఖమేనీ పాలనను అంతం చేయడం తమ ఉద్దేశం కాదని, కేవలం అణు స్థావరాలే తమ లక్ష్యమని చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే స్పందించిన వైట్‌హౌస్.. శాంతి చర్చల కోసం ద్వారాలు తెరిచే ఉన్నాయని, ఇందు కోసం రెండు వారాల గడువు ఇస్తున్నట్లు ప్రకటన చేసింది. నిర్ణయం తీసుకునే ముందు ట్రంప్ అనేక కోణాల్లో ఆలోచిస్తున్నారని, ప్రపంచ నేతల మాటలతోపాటు అమెరికా ప్రజలు, సలహాదారుల సూచనలను ఆయన పరిగణనలోకి తీసుకుంటున్నారని తెలిపింది.

## ఆంగ్లం సిగ్గుచేటు కాదు.. విద్యార్థుల అభివృద్ధికి ఊతం



**ఇంటర్నెట్ డెస్క్:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్రమంత్రి అమిత్ షా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుచేటు కాదని.. విద్యార్థుల సాధికారతకు అది చిహ్నమన్నారు. ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష అవసరం ఎంతో ఉందని.. మాతృ భాషతో పాటు ఆంగ్లం తప్పకుండా నేర్పాలని సూచించారు. ఆ భాష విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని, ఉపాధిని కల్పిస్తుందని తెలిపారు. భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదని రాహుల్ గాంధీ విమర్శించారు. అందుకే వారిని విద్యకు దూరం చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి మాతృభాష ఎంత ముఖ్యమో.. ఆంగ్ల భాష కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రతి భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని.. వాటిని మనం గౌరవించాలన్నారు. అదే సమయంలో ప్రపంచంతో పోటీ పడడానికి వీలుగా ఆంగ్ల విద్యను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**అంధ విద్యార్థుల గీతాలాపన.. కంటతడి పెట్టిన రాష్ట్రపతి**

ఇటీవల ఓ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. ఈ దేశంలో ఇంగ్లిషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని అన్నారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని పేర్కొన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు.

## ఎయిర్‌స్పేస్ తెరిచిన ఇరాన్



**న్యూఢిల్లీ:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఉధృతమవుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియాకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులు తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు వీలుగా ఇప్పటికే మూసివేసిన ఎయిర్‌స్పేస్‌ను తెరిచింది. దీంతో ఇరాన్ నగరాల్లో చిక్కుకుపోయిన సుమారు 1,000 మంది భారతీయ విద్యార్థులను 'ఆపరేషన్ సింధు' కింద ప్రత్యేక విమానాల్లో న్యూఢిల్లీకి తీసుకువస్తున్నారు. రాబోయే రెండ్రోజుల్లో వీరంతా ఢిల్లీకి చేరుకుంటారు.

**తొలివిమానం**

కాగా, ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థులతో వస్తున్న తొలివిమానం శుక్రవారం రాత్రి 11 గంటలకు న్యూఢిల్లీ చేరే అవకాశం ఉంది. రెండో విమానం శనివారం ఉదయం, మూడో విమానం అదేరోజు సాయంత్రం ఇండియాకు చేరుకుంటాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతుండటంతో దాదాపు అన్ని అంతర్జాతీయ విమానాలకు ఎయిర్‌స్పేస్‌ను ఇరాన్ మూసివేసింది. అయితే ఇండియా కోసం ప్రత్యేకమైన క్యారిడార్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి తరలించేందుకు ఇరాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఇరాన్‌లో 4,000 మందికి పైగా భారతీయులు నివసిస్తుండగా, వీరిలో సగం మంది విద్యార్థులు ఉన్నారు. 'ఆపరేషన్ సింధు' కింద భారత ప్రభుత్వం 110 మంది భారతీయ విద్యార్థులను ఇప్పటికే న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. వీరంతా ఇరాన్ నుంచి అర్మేనియా చేరుకోవడంతో అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో ఢిల్లీ తీసుకువచ్చారు.

## ఇజ్రాయెల్‌తో యుద్ధం.. ఇరాన్‌కు చైనా రహస్య సాయం..?



ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ఎనిమిదో రోజుకు చేరింది. ఇరు దేశాలు పరస్పరం క్షిపణుల వర్షం కురిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం ఇరాన్‌లోని అణు స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు కొనసాగించింది. ప్రతిగా క్లస్టర్ బాంబులతో కూడిన క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి టెహ్రాన్ ఎక్కుపెట్టింది. రెండు దేశాల మధ్య యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇక ఈ యుద్ధంలో ప్రపంచ దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు పలుకుతున్న విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ ఒంటరైంది. ఈ క్రమంలో ఇరాన్‌కు చైనా సాయం చేస్తున్నట్లు తెలిసింది. ఇజ్రాయెల్‌తో యుద్ధంలో ఇరాన్‌కు చైనా రహస్యంగా ఆయుధాలు పంపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. మూడు మిస్టరీ కార్గో విమానాలను టెహ్రాన్‌కు పంపినట్లు తెలిసింది. ఈనెల 14 నుంచి మూడు బోయింగ్-747 విమానాలు చైనాలోని వివిధ ప్రాంతాల నుంచి టెహ్రాన్ వైపు వెళ్లినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. పలు నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరిట గత శుక్రవారం దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే అంటే శనివారం తొలి బోయింగ్ విమానం ఇరాన్‌వైపు వెళ్లింది. ఆ తర్వాత ఆదివారం రెండో విమానం, సోమవారం మూడో బోయింగ్ విమానం చైనా నుంచి బయల్దేరి వెళ్లాయి. ఈ రకమైన బోయింగ్ 747లను భారీ సైనిక పరికరాలను రవాణా చేయడానికి ఉపయోగిస్తారు. ఈ మూడు విమానాలూ కజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, తుర్క్మెనిస్థాన్ వైపు నుంచి ఇరాన్ సమీపంలోని వెళ్లాయి. ఆ తర్వాత అవి రాడార్ నుంచి కనిపించకుండా పోయాయి. మూడు విమానాల తుది గమ్యస్థానం లక్సెంబర్గ్‌గా ఉన్నప్పటికీ అవి అక్కడికి వెళ్లలేదు. దీంతో అవి ఇరాన్ వైపు వెళ్లి ఉంటాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్‌తో యుద్ధంలో ఇరాన్‌కు చైనా రహస్యంగా కార్గో విమానాల్లో సైనిక పరికరాలు సాయంగా పంపుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

# అరెస్ట్ చేద్దామా... వద్దా?

-మొదటిపేజీ తరువాయి

వాస్తవం. లండన్‌కు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్' తో కలిసి 4 సంవత్సరాలపాటు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎఫ్ఈఓ, గ్రీన్‌కో గ్రూప్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. మొదటి రేసు 2023 ఫిబ్రవరి 11న జరిగింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 10న రెండో విడత రేసు జరగాల్సి ఉంది. కానీ 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రెండో రేసును ప్రభుత్వం రద్దు చేసింది. ఒప్పందంలోని షరతులను కాంగ్రెస్ సర్కార్ తప్పుబట్టింది. ఆర్థిక లావాదేవీలలో అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా విదేశీ కంపెనీకి రూ. 55 కోట్లు చెల్లించారని ఈ రేసును రద్దు చేసింది. దీనికి కారణమైన అధికారులను, నాటి మాజీ మంత్రి కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసి విచారణకు పిలిపించిందిమున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా కేటీఆర్ ఈ మొత్తాన్ని హెచ్ఎండీఏ ద్వారా చెల్లింపులు జరపాలని ఆదేశించారని, క్యాబినెట్, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా ఈ లావాదేవీ జరిగిందన్నది ఆరోపణ. అంతే కాకుండా, ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నప్పుడు, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోలేదన్నది మరో ఆరోపణ. సరైన అనుమతులు తీసుకోకపోవడం వల్ల హెచ్ఎండీఏకు రూ. 8.06 కోట్లు అదనపు పన్నుల భారం పడిందని ఏసీబీ తన ఫిర్యాదు పత్రంలో పేర్కొంది. దీనిపై ఇప్పటికే ఏసీబీ రెండు సార్లు మాజీ మంత్రి కేటీఆర్‌ను పిలిపించి విచారణ జరిపింది. అయితే ఈ కేసులో ఏ పార్టీకి ఏం లాభం, ఏం నష్టం జరుగుతుందో చూద్దాం.బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, ఇందులో కేసీఆర్ కుటుంబ సభ్యులు భారీగా లబ్ధిపొందారని కాంగ్రెస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. తాము అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులపై విచారణ జరుపుతామని ప్రతీ వేదికపైనా చెప్పారు. అందుకు అనుగుణంగా, ఓ వైపు కాళేశ్వరం ప్రాజెక్టుపైన, విద్యుత్ కొనుగోళ్ల విషయంలో కేసీఆర్ పైన, హరీశ్ రావు పైన; ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేటీఆర్ పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటీసులు జారీ చేసి విచారణ జరిపింది. ఇది ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నామని చెప్పుకోవచ్చు. తాము చెప్పినట్లే పారదర్శకమైన పాలన అందిస్తున్నామని ప్రజలకు చెప్పుకునే అవకాశం కలుగుతుంది. పాలనలో జరిగే లోపాలను ఈ రాజకీయపరమైన కేసుల ద్వారా కప్పి పుచ్చడమే కాకుండా, ఇతర అంశాలపై ప్రజల మనసులు మళ్లించే వెసులుబాటు ఉంటుంది. అంతే కాకుండా, ఓటుకు నోటు కేసు విషయంలో తనను జైల్లో పెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకున్నట్లవుతుంది. తద్వారా తన రాజకీయ శత్రువులకు స్పష్టమైన సంకేతం పంపే వీలు కలుగుతుంది. దీని ద్వారా ప్రతిపక్ష నేతలను, పార్టీలో తనకు పోటీగా ఉండే నేతలపైన సీఎం రేవంత్ రెడ్డి పైచేయి సాధించే వీలుంటుంది.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, పార్టీలో ట్రబుల్ షూటర్ హరీశ్ రావుపై కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం, అందులో అవినీతి జరిగిందని రేవంత్ సర్కార్ ఆరోపణలు, మరోవైపు లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్లి రావడం గులాబీ పార్టీని గుక్కతిప్పుకోలేకుండా చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఫార్ములా ఈ రేస్ కార్ వ్యవహారంలో కేసు నమోదు కావడం పార్టీని తీవ్ర నిరాశలోకి నెడుతోంది. పార్టీలో నెంబర్ టూ నేతపై కేసులు, విచారణ పార్టీ ప్రతిష్ఠను దెబ్బ తీస్తాయి. కేటీఆర్ ప్రతిష్ఠకు మచ్చగా మారవచ్చు. పార్టీ కార్యకర్తలు నైతికంగా దెబ్బతింటారు. ఇలాంటి కేసులు, న్యాయస్థానాల చుట్టూ తిరగడంపై దృష్టి పెట్టాల్సి వస్తుంది. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, బలోపేతం చేసే వ్యూహాలకు పదునుపెట్టే సమయం ఉండదు. మానసిక ఒత్తిడికి గురికావాల్సి వస్తుంది. ఇవన్నీ వ్యక్తిగతంగా కేటీఆర్ కు, పార్టీ భవిష్యత్తుకు నష్టం కలిగించే అంశాలు. ఈ కేసుల నుంచి బయటపడితే కేటీఆర్ కు పెద్ద ఎత్తున ప్రజల సానుభూతి లభిస్తుంది. అన్యాయంగా కక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం జైలుకు పంపిందన్న ప్రజల సానుభూతి కేటీఆర్ పై వెల్లువెత్తుతుంది. కాంగ్రెస్ రాజకీయ వేధింపులు అని ఆ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేక భావజాలాన్ని రేకెత్తించవచ్చు. "జైలుకెళతా" అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఆయన లీడర్‌షిప్‌ను బలోపేతం చేయవచ్చు. ఈ కేసులో తన తప్పు లేదని ఆధారాలు చూపి బయటపడితే ఆ పోరాట పటిమ వల్ల కేటీఆర్ పటిష్టమైన నాయకుడిగా మరింత ఎదిగే అవకాశం ఉంది. ఈ విచారణలను ఎదుర్కోవడం వల్ల బలమైన నాయకుడిగా రూపొందడం జరుగుతుంది.తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ అధికార మార్పిడి చోటు చేసుకున్న తర్వాత జరుగుతున్న రాజకీయాలివి. ఇందులో అవినీతి జరిగిందా లేదా అన్నది పక్కన పెడితే, ప్రతీకార రాజకీయాలకు మాత్రం ఇది మూలంగా చెప్పవచ్చు. ప్రతిపక్షాలను బలహీనపర్చడానికి అధికార పక్షం వాడే ఆయుధంగా రానున్న రోజుల్లో ఈ కేసులు మారవచ్చు. ఒకవేళ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఇలాంటి కేసులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ కీలక నేతలు సైతం సిద్ధపడాల్సి వస్తుంది. ఈ వ్యవహారం అంతా తెలంగాణ రాజకీయాలపైన, రాజకీయ నాయకుల భవిష్యత్తుపైన తీవ్ర ప్రభావం చూపే అవకాశం రానున్న రోజుల్లో ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కేబినెట్ చుట్టూ కాళేశ్వరం

**కరీంనగర్ :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ... కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచినప్పటికీ, దాని నిర్మాణ ప్రక్రియ చుట్టూ రాజకీయ వివాదాలు ఆగడం లేదు. ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందనే ఆరోపణలు రాజకీయ వేదికపై తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇస్తూ, ఈ ఆరోపణలను ఖండించారు.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ?స్టేజ్ నీటిపారుదల పథకంగా గుర్తింపు పొందింది. గోదావరి నదిపై నిర్మితమైన ఈ ప్రాజెక్టు, తెలంగాణలో 18.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 టీఎంసీల తాగునీరు, 16 టీఎంసీల పారిశ్రామిక నీటిని అందించడానికి రూపొందించబడింది. 2016లో భూమి పూజతో ప్రారంభమై, 2019లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని జాతికి అంకితం చేశారు. అయితే, ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.80 వేల నుంచి రూ.1.47 లక్షల కోట్లకు పెరగడం, అలాగే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నిర్మాణ లోపాల ఆరోపణలు వివాదాస్పదమయ్యాయి.



**కేబినెట్ ఆమోదం.. వివాదం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించబడిందని ఆరోపించడం రాజకీయ రగడకు కారణమైంది. ఈ వ్యాఖ్యలు, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పారదర్శకత లేకుండా నిర్ణయాలు తీసుకుందనే సందేశాన్ని ఇవ్వడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తాయి. దీనికి సమాధానంగా, ఈటెల రాజేందర్, కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం దేశంలో ఎక్కడా జరగలేదని, అలాంటి ఆరోపణలు నిరాధారమని వాదించారు. ఈటెల, అప్పటి కేబినెట్‌లో ఉన్న ముగ్గురు మంత్రులు (ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నవారు) స్పష్టత ఇవ్వగలరని సవాల్ విసిరారు. ఈటెల రాజేందర్, కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి నిర్ణయం కేబినెట్‌లో చర్చించబడిందని, ఆమోదం పొందిందని గట్టిగా చెప్పారు. ఈ వాదనలు, ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత ఉందని, అన్ని చట్టబద్ధమైన ప్రక్రియలు పాటించబడ్డాయని సూచిస్తున్నాయి. అయితే, ఈటెల సవాల్‌లోని "దేశంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటన ఉందా?" అనే ప్రశ్న, ఈ ఆరోపణల చుట్టూ రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అభిప్రాయాన్ని బలపరుస్తోంది.రేవంత్ రెడ్డి ఆరోపణలు, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అవినీతి, అక్రమ నిర్ణయాల ఆరోపణలను బలపరచడానికి భాగంగా కనిపిస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ, నిర్మాణ లోపాలు, అవినీతి ఆరోపణలతో కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలు రాజకీయంగా బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా అర్థమవుతోంది. అయితే, కేబినెట్ ఆమోదం లేని నిర్మాణం అనే ఆరోపణకు స్పష్టమైన ఆధారాలు లేని పక్షంలో, ఇది కేవలం రాజకీయ విమర్శగానే మిగిలే అవకాశం ఉంది.ప్రస్తుతం, జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, డిజైన్ లోపాలు, ఆర్థిక అంశాలపై విచారణ జరుపుతోంది. ఈ కమిషన్ ఇప్పటికే ఇంజనీర్లు, రిటైర్డ్ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి సాక్ష్యాలు సేకరించింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటెల రాజేందర్ వంటి రాజకీయ నాయకులను కూడా విచారించింది. ఈ విచారణ ఫలితాలు, కేబినెట్ ఆమోదం సహా ప్రాజెక్టు నిర్ణయ ప్రక్రియలోని సత్యాసత్యాలను వెల్లడి చేయవచ్చు.డిజైన్ మార్పులు: ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరంగా రీడిజైన్ చేయడం, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజీ స్థలం మార్చడం.ఆర్థిక అంశాలు: రూ.1.47 లక్షల కోట్ల వ్యయం, కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లుల చెల్లింపు.నిర్మాణ లోపాలు: మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన బ్లాకులు, ఇసుక కొట్టుకుపోవడం వంటి సమస్యలు.

కాళేశ్వరం వివాదం, తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న శక్తి ప్రదర్శనలో ఒక భాగంగా కనిపిస్తోంది. కాంగ్రెస్, ఈ ప్రాజెక్టును బీఆర్ఎస్ అవినీతికి ప్రతీకగా చిత్రీకరిస్తూ, ప్రజల్లో తమ పాలనా సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. మరోవైపు, బీఆర్ఎస్, కాళేశ్వరం ప్రాజెక్టును తమ పాలనలో సాధించిన గొప్ప విజయంగా చూపించి, ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా పేర్కొంటోంది. ఈటెల రాజేందర్, బీజేపీ నేతగా ఉంటూ బీఆర్ఎస్‌కు మద్దతుగా మాట్లాడటం, రాజకీయ సమీకరణాల్లో మరో కోణాన్ని జోడిస్తోంది.

## హైదరాబాద్ నగరంలో మరో ఫ్లై ఓవర్.

**హైదరాబాద్ :** హైదరాబాద్ ట్రాఫిక్‌కి గుడ్‌బై చెప్పే రోజులు దగ్గరపడుతున్నాయి. ఒకేసారి పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే ఫ్లైఓవర్‌లు, ర్యాంప్‌లు, అండర్‌పాస్‌లు హైదరాబాద్ నగర రూపాన్ని మార్చేస్తున్నాయి. తాజాగా, కొండాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో 'శిల్పా లేఅవుట్ ఫేజ్-2 ఫ్లైఓవర్' నిర్మాణం పూర్తి కావచ్చింది. ఈ నెల 28వ తేదీన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రస్తుత నగర పరిస్థితుల్లో ఇది చాలా మంచి వార్తగా నగరవాసులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఇది సాఫ్ట్‌వేర్ కారిడార్‌లో బిగ్ రిలీఫ్‌గా మారనుంది. ఈ ఫ్లైఓవర్‌కు మాజీ మంత్రి, ప్రజాకవి, మాస్ నాయకుడిగా గుర్తింపు పొందిన పి. జనార్దన్ రెడ్డి (పీజెఆర్) పేరు పెట్టడం మరో విశేషం. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన ఈ నేత పేరు మీదుగా ఓ ప్రధాన మార్గాన్ని అభివృద్ధి చేయడం పీబీఎన్ఆర్ మిత్రులకు గర్వకారణంగా మారింది. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రత్యేకతలు ఇవే ఇది సుమారు 2 కిలోమీటర్ల పొడవునా నిర్మించబడింది. హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అమలు చేస్తున్న వ్యూహాత్మక రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూ.172 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి మధ్య ట్రాఫిక్ క్లియర్‌గా సాగేందుకు ఇది కీలకం కానుంది. ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడమే కాకుండా, దాని పరిసరాల్లో సుందరీకరణ పనులు, స్ట్రీట్ లైటింగ్, సోషల్ వాల్ ఆర్ట్ వంటి వాటిని కూడా త్వరగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలాగే, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూడా అన్ని పనులను జూన్ 28కి ముందు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మొత్తం ఎన్ని ఫ్లైఓవర్లు ఉన్నాయంటే? ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 35కి పైగా ఫ్లైఓవర్లు ఉన్నాయి. వీటిలో చాలావరకు ాఖీఆఖ కింద నిర్మించబడ్డవే. గత ఏడేళ్లలో హైదరాబాద్ ట్రాఫిక్ స్మార్ట్‌గా మారడానికి జీహెచ్ఎంసీ, ఊఖీఆఅఒలు ఎంతో కీలకంగా పనిచేశాయి. 2024 చివరి నాటికి మరో 8-10 ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు, అండర్‌పాస్‌లు పూర్తి కానున్నాయి. దీని ద్వారా ట్రాఫిక్‌ను మరింత సులభతరం చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. గచ్చిబౌలి మధ్య ప్రయాణ సమయం 20 నిమిషాల నుంచి 5 నిమిషాలకు తగ్గే అవకాశం ఉంది. రోజు ప్రయాణించే లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులకు ఊరట లభించనుంది. సమీప ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోకి రాకపోకలు సులభం కానున్నాయి. ట్రాఫిక్ వల్ల వృథా అయ్యే ఇంధనం, సమయాన్ని ఆదా చేస్తుంది. వాహనాల వేగాన్ని తగ్గించకుండా నిరీక్షణ లేకుండా ప్రయాణించేందుకు వీలవుతుంది. ఫ్యూచర్ హైదరాబాద్ ? ఫ్లైఓవర్ హబ్! హైదరాబాద్ ఇప్పుడు మెట్రో, మల్టీలెవల్ జంక్షన్, స్మార్ట్ ఫ్లైఓవర్‌ల నగరంగా పేరుగాంచుతోంది. రాబోయే రోజుల్లో మెట్రో రూట్లతో పాటు, రింగ్ రోడ్డు ప్రాజెక్టులతో పాటు మరిన్ని స్మార్ట్ కనెక్టివిటీలు వచ్చే అవకాశాలున్నాయి. ఫ్లైఓవర్‌లు వేగంగా పూర్తవుతున్న తీరును చూస్తే.. ట్రాఫిక్‌తో వేదన భరించాల్సిన రోజులు ముగిసినట్టే అనిపిస్తుంది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా అడుగులు వేస్తోంది జీహెచ్ఎంసీ. పీజెఆర్ ఫ్లైఓవర్ ప్రారంభంతో నగరంలోని ముఖ్య మార్గాల్లో రద్దీ తగ్గుతుంది. ముఖ్యంగా ఐటీ హబ్ పరిధిలో ఇది కీలకమవుతుంది. హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ క్లాస్ మాడల్‌గా తీర్చిదిద్దేందుకు జరుగుతున్న ఈ మార్పులు నిజంగా అభినందనీయమని నగరవాసులు అంటున్నారు.

## ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోం

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఢిల్లీలో ఇవాళ(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఎవరితోనూ తాము వివాదం కోరుకోవడం లేదని.. ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాజిల్లాలో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీకి తాను అడిగినందుకు మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుపడుతున్నారని.. ఆయన వాదనలో పస లేదని చెప్పారు. 2023లో కేంద్రానికి హరీష్‌రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. తెలంగాణలో తమ ప్రాజెక్ట్‌లు పూర్తయి, పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకున్న తర్వాతే ఆంధ్రప్రదేశ్ వారి ప్రాజెక్ట్‌ల గురించి ఆలోచించాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నీళ్లు, నిధుల పేరిట మోసపూరిత సెంటిమెంట్‌ని గతంలో బీఆర్ఎస్ నేతలు అడ్డుపెట్టుకున్నారని.. ఇప్పుడు జలాలను సంజీవని అని భావిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని మండిపడ్డారు. గతంలో ఏపీకి అన్ని హక్కులు రాసిచ్చారని ఆరోపించారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించారని చెప్పారు. ఈ ఏడాదిలో తెలంగాణలో పండిన అత్యధిక పంటలకు కాళేశ్వరం నీళ్లకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచ్చింది కేసీఆర్, హరీష్‌రావులే అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. తెలంగాణ ధాన్యాగారంగా మారేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సంబంధం లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల హక్కులను కేసీఆర్, హరీష్‌రావే ఏపీకి రాసిచ్చారని ఆరోపించారు. జలవివాదాలు పెట్టుకోవడం తమ విధానం కాదని స్పష్టం చేశారు. చర్చలతోనే సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీష్‌రావే అని ఆరోపించారు. అధికారం కోల్పోయిన అసహనంలో హరీష్‌రావు ఉన్నారని విమర్శించారు. తాను కేంద్రమంత్రులను కలిసే ఒకరోజు ముందే కిషన్‌రెడ్డి కలిశారని చెప్పారు. కేటీఆర్‌కు కిషన్‌రెడ్డి లైజనింగ్ అధికారిగా పనిచేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్‌షా అన్నారని గుర్తుచేశారు. కేబినెట్ నిర్ణయం తర్వాతే కాళేశ్వరం కట్టారని ఎంపీ ఈటల రాజేందర్ చెబుతున్నారని అన్నారు. ఏది నిజమో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక వచ్చాక స్పందిస్తా



-మొదటిపేజీ తరువాయి

తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్.. గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

## సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా..!

-మొదటిపేజీ తరువాయి



75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతున్నది. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ఫ్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వేస్తామని ప్రగల్భాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్ధాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామీల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ఫ్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మోదీ 11 ఏళ్ల పాలన స్వర్ణయుగం





**11 ఏళ్ల మోదీ ప్రభుత్వం.. ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్**

**రాజేంద్రనగర్,జూన్20(సూర్యరేఖ)** ప్రధానమంత్రి మోదీ పాలన చేపట్టి 11 ఏళ్లు పూర్తయిన క్రమంలో దేశం అభివృద్ధిలో ఎంతో ముందుకు దూసుకెళ్లిందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు.రాజేంద్రనగర్ అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో సంకల్ప సభ మాణిక్యమ్మ కాలనీలో జోగి రవి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోసుపల్లి ప్రతాప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియ చేయాలని కోరారు.ప్రపంచంలో మొదటి ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ కూడా చేరిందన్నారు.మోదీ సర్కారు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలతో బడుగ బలహీన వర్గాలకు ఎనలేని చేకూరుతోందన్నారు.మానవ వనరుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ 'న్యూ ఇండియా'కు మోదీ ప్రభుత్వం పునాది వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యదర్శి పురుషోత్తం,రాష్ట్ర కార్యదర్శి బిచ్చగాళ్ల రమేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానంద్,నరేందర్ ప్రశాంత్,జిల్లా అధ్యక్షుడు ఎస్సీ మోర్చా జ్ఞానేశ్వర్ ప్రధాన కార్యదర్శి కోరని క్రాంతి సత్యనారాయణ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి







**లేని పక్షంలో దశలవారీగా ఆందోళన తప్పదు**

**జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యచరణ**

**జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజెఎఫ్**

**రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ**

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా మిట్టపల్లి మధు**

**మంచిర్యాల,జూన్20(సూర్య రేఖ)** తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారంలో మరింత జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు.శుక్రవారం మంచిర్యాలలోని నస్పూర్ సీసీసీ ప్రెస్ క్లబ్ లో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది.ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..టిడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.జర్నలిస్టులకు అండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని,ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో కొందరు ఫెడరేషన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే. ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు.జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపాతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని ఒకవైపు యాజమాన్యాలు ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం లేదని మరోవైపు దాడులు అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు.కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు.ఈ మహాసభలో సీపీఐ రాష్ట్రదర్శి వర్గ సభ్యుడు శంకర్, ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్,కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు,నేషనల్ కౌన్సిల్ సభ్యుడు యూసుఫ్,జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు,కో- కన్వీనర్లు వెంకట స్వామి గడ్డం సత్యా గౌడ్,మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడుగా మిట్టపల్లి మధు(సూర్య) ఉపాధ్యక్షుడుగా వెంకటస్వామి (ప్రజాపాలన) కార్యదర్శిగా గడ్డం సత్యగౌడ్(నేటిధాత్రి),సంయుక్త కార్యదర్శులుగా నేరెళ్ళ నరేష్ గౌడ్,నరేందర్ సుమన్ రవి కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎంఏ హఫీజ్,ఇప్ప సురేష్,సందలేని నర్సయ్య, సదానందం, శ్రీనివాస్,కోశాధికారిగా సబ్బని భాస్కర్ కార్యవర్గ సభ్యులుగా ఎండీ సుల్తాన్ ఎస్.మల్లేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా శానగొండ శ్రీనాథ్ ఎన్నికైనట్లు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**జగిత్యాల :** విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలని అదేవిధంగా న్యాయ నిరూపణ జరగాలంటే సరైన,అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఎస్పీ ప్రారంభించారు. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిద విబాగాలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో, ఫోటో, వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానిక చక్కని వేదిక అన్నారు. ఈ యొక్క డ్యూటీ మీట్లో ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. జాతీయ స్థాయి లో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకా రం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీలు వెంకటరమణ,రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీ ఖాన్,శ్రీధర్, సుధాకర్, కరుణాకర్ రవి,సురేష్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు,సైదులు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టా భూమీపై అసత్యపు ఆరోపణలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా,జూన్ 21(సూర్యరేఖ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము తెర్లుమద్ది గ్రామములో బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం 244/1బీలో ఉన్న భూమి పట్టకూ ఉందనీ,ఈ భూమిని గతములో ముస్తాబాద్ కి చెందిన మేడిశెట్టి రాజయ్య నుండి 35 ఏండ్ల క్రిందటే కొనుగోలు చేసుకున్నామని,మేము సొంతంగా మేడిశెట్టి రాజయ్య నుండి కొనుగోలు చేసుకొని,పట్టా కూడా 30 ఏళ్ల క్రిందటే మా పైన ఉన్నదని, మామిండ్ల దేవయ్య తన ఆవేదనను వ్యక్తం చేశాడు.కేటీఆర్ అనుచరులనీ కబ్జా చేశారని శనార్తి తెలంగాణ లో వార్తలు ప్రచురిస్తు న్నారు.ఇది అవాస్తవమని,ఈ భూమికి సంబంధించిన వివరాలు కోర్టు లో ఉన్నాయని కోర్టు అంతిమ తీర్పు ఇచ్చే వరకు మమ్మల్ని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని బాధితుడు మామిండ్ల దేవయ్య మీడియా ముందు తెలియజేసాడు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల :** సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లాలోని లింగంపేట్ గ్రామంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పర్యటించారు.ఈ సంధర్భంగా సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాబోయే 3 నెలల పాటు పారిశుధ్య నిర్వహణను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలలో వైద్య శాఖ సిబ్బంది భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఆశా కార్యకర్తల దగ్గర అన్ని విధాల మందులు జ్వరం, దగ్గు ,సీజనల్ వ్యాధులు సంబంధించి ప్రజలకు అవసరమైన మేరకు అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని,డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.

## థాయ్‌లాండ్‌లో కొడుకు పెళ్లి.. ఏసీబీ కస్టడీకి నూనె శ్రీధర్..




**హైదరాబాద్ :** కాళేశ్వరం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ను కస్టడీకి తీసుకొని విచారించనున్నారు ఏసీబీ అధికారులు. కరీంనగర్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పనిచేస్తున్నటువంటి శ్రీధర్ నివాసం కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు పది రోజుల క్రితం సోదాలు నిర్వహించి రూ.200 కోట్లకు పైగా ఆస్తులను గుర్తించారు. అంతేకాకుండా కుమారుడి వివాహం థాయిలాండ్‌లో చేయగా రిసెప్షన్ హల్దీ ఫంక్షన్స్ రిసాట్లల్లో పలు హోటల్స్ లలో నిర్వహించారు.అధికారులు గుర్తించినటువంటి ఆస్తుల్లో తెల్లాపూర్ లోని విల్లా షేక్పేట్ లో గేటెడ్ కమ్యూనిటీ హాల్లో ప్లాట్, అమీర్‌పేట్‌లో కమర్షియల్, కాంప్లెక్స్ కరీంనగర్‌లో మూడు ప్లాట్లు, హైదరాబాద్ వరంగల్ కరీంనగర్లలో మూడు భవనాలు, 16 ఎకరాల భూమి, 19 ఇళ్ల స్థలాలు, రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లను గుర్తించారు. ఈ విధంగా పెద్ద మొత్తంలో ఆస్తులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శ్రీధర్‌ను కస్టడీకి తీసుకొని విచారిస్తే చాలా అంశాలు బయటపడే అవకాశం ఉంటుందని భావించిన అధికారులు ఏసీబీ కోర్టులో ఐదు రోజులపాటు కస్టడీ పిటీషన్ను దాఖలు చేశారు. ఏసీబీ కోర్టు అందుకుగాను ఐదు రోజుల పాటు కస్టడీని అధికారులకు ఇచ్చింది. ఈ రోజు ఉదయం శ్రీధర్ను కస్టడీకి తీసుకొని ఐదు రోజులు పాటు విచారించరున్నారు ఏసీబీ అధికారులు. కాలేశ్వరంలో కీలక బాధ్యతలు చూసినటువంటి నూనె శ్రీధర్ సంవత్సరం పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్ఫర్ చేసిన అక్కడే ఉండి పనిచేయడం, అందుకుగాను కాలేశ్వరంలో పనిచేస్తున్న ఈఎంసి అనిల్ ఆదేశాల మేరకే అక్కడ ఉండి పనిచేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే అనిల్‌కు ఎవరు ఆదేశాలు జారీ చేశారు? ప్రిన్సిపల్ సెక్రటరీ ట్రాన్స్ఫర్ చేసినా ఎందుకు అక్కడే పని చేశారు? ఎవరి ఆదేశాల మేరకు ఇదంతా జరిగిందని కోణంలో ఏసీబీ అధికారులు విచారించబోతున్నారు. మరోవైపు బ్యాంకు లాకర్ సైతం కూడా తెరిచి శ్రీధర్ ఆస్తుల చిట్టాను బయటపెట్టే అవకాశం కనిపిస్తోంది.

## ఆడపులిపేరు క్లీంకారా...

**హైదరాబాద్ :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. మెగా గారాల పట్టి 'క్లీంకార' బర్త్ డే సందర్భంగా హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కులోని పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. వాటిలో ఓ ఆడపులికి 'క్లీంకార' పేరు పెట్టారు.ఈ సందర్భంగా టైగర్ ఎన్‌క్లోజర్ వద్ద కూతురు క్లీంకారతో కలిసి దిగిన ఫోటోను ఉపాసన తాజాగా.. తన ఇన్ స్టాలో షేర్ చేశారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా జూ పార్కు సిబ్బందికి థాంక్స్ చెప్పారు ఉపాసన. జూలోని ఓ ఆడపులికి తన కూతురి పేరు పెట్టినట్లు చెప్పారు. 'ఏడాది క్రితం ఇది కేవలం ఓ చిన్న పులి పిల్ల. కానీ ఈ రోజు ఇది ఒక ఉల్లాసభరితమైన ఆడపులి. దానికి మా కుమార్తె క్లీంకార పేరు పెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఇంతటి ప్రేమాభిమానాలు చూపించిన హైదరాబాద్ జూ సిబ్బందికి థాంక్స్. వన్యప్రాణులు అడవికే సొంతం. అయినా వాటిని సంరక్షించేందుకు మేము సపోర్ట్ చేస్తాం. దయ, ధైర్యం, కరుణతో పెరగడం ఇక్కడ ఉంది.' అంటూ రాసుకొచ్చారు.

**క్లీంకార' బర్త్ డే స్పెషల్**

తన కుమార్తె 'క్లీంకార' రెండో బర్త్ డే సందర్భంగా పాపతో కలిసి జూపార్కుకు వెళ్లిన ఉపాసన.. జూలోని వివిధ జంతువుల ఎన్‌క్లోజర్స్ వీక్షించారు. ఆ తర్వాత జూపార్కులోని పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. వాటి పోషణకు అవసరమైన డబ్బులను చెక్కు రూపంలో జూ పార్క్ డైరెక్టర్ డా.సునీల్ హిరేమత్‌ను సంప్రదించి అందజేశారు. శుక్రవారం తమ గారాల పట్టి క్లీంకార బర్త్ డే సందర్భంగా.. జూలోని ఓ ఆడపులికి ఆమె పేరు పెట్టారు. దీంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు ఉపాసన. 2012లో రామ్ చరణ్, ఉపాసన వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. దాదాపు 11 ఏళ్ల తర్వాత వారికి కుమార్తె 'క్లీంకార' పుట్టింది. ఇప్పటివరకూ చిన్నారి ఫేస్ రివీల్ కాకుండా జాగ్రత్త పడ్డారు. అప్పుడప్పుడూ చరణ్ చిన్నారిని ఎత్తుకున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. 'క్లీంకార' పూర్తి ఫేస్ మాత్రం రివీల్ కాలేదు.

# బెల్లంపల్లి పట్టణంలో ఘనంగా టిడిపి నాయకుడు గుల్లపెల్లి బుచ్చిలింగం ఆరవ వర్ధంతి వేడుకలు








**బెల్లంపల్లి,జూన్20 (సూర్యరేఖ)** టిడిపి సీనియర్ నాయకులు స్వర్గీయ గుల్లపెల్లి బుచ్చిలింగం ఆరవ వర్ధంతిని పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ వేడుకల్లో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు,టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మని రామ్ సింగ్ మాట్లాడుతూ...బుచ్చిలింగం బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. అలాగే పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ని ఒప్పించి 1987లో బెల్లంపల్లి,కాగజ్నగర్ మున్సిపాలిటీలుగా ఏర్పడడానికి బుచ్చిలింగం కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు.టిడిపి పార్టీ స్థాపించిన తర్వాత ప్రజల సంక్షేమం గురించి ఎన్నో పథకాలను అలాగే బీసీలకు 33 శాతం రిజర్వేషన్,డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీ లేని రుణాలు,సింగరేణిలో 35 నుంచి 40 వేల మంది వరకు నిరుద్యోగులకు పరుగుపందెం ద్వారా ఉద్యోగాలు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర పోషించినా గొప్ప నాయకుడు బుచ్చిలింగం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షుడు బుల్లు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఓ జీవరత్నం,తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,సిహెచ్ రమేష్ గంగాధర్ గౌడ్,పుల్లూరి పోశం,గంగాధర్ గౌడ్,ఎండి హసన్, ఎండి.అస్గర్ బాషా ఏం.గోపాల్ బి.సత్యనారాయణ ఎం రాజయ్య కె.వెంకటేష్ గైని తిరుపతి వెంకటేశ్వర గౌడ్ భూకాల శంకర్,ఎస్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి కృషి

### మౌలిక వసతుల కల్పనతో చిల్కానగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం: రూ.1.4 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,జూన్ 20 (సూర్యరేఖ)** దీర్ఘకాలిక సమస్యలన్నింటినీ పరిష్కరించి చిల్కానగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని న్యూరాంనగర్ కాలనీ బీరప్ప గడ్డ,ప్రశాంత్ నగర్ కాలనీలో సుమారు రూ.80 లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్లైన్ పనులకు కావేరినగర్ కల్వర్టు వద్ద చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారిలో రూ.16.5 లక్షలతో బాక్స్ డ్రైన్ పనులకు,కావేరినగర్ కల్వర్టు వద్ద ఇరువైపులా రూ.7 లక్షలతో చైన్ లింకు ఫెన్సింగ్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి,లతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... చిల్కానగర్ డివిజన్ ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ ను ఒక ప్రణాళిక అబద్ధంగా సీవరేజ్ పైప్ లైన్లు,స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్ లైన్లు,బాక్స్ డ్రైన్ లతో,మంచినీళ్ల పైపులైన్లు వేసిన అనంతరం సిసి రోడ్లతో అన్ని ప్రాంతాలను అటు బస్తీలు,కాలనీలను సమానంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.ఉప్పల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనలో చిల్కానగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ.హరిలాల్,డి.ఈ. వినీల్ గౌడ్ ఏ.ఈ.రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు,బస్తీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి చుట్టూ సిమెంట్ ఫ్లోరింగ్ చేయాలి





**అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్**

**ఉప్పల్,జూన్ 20 (సూర్యరేఖ)** రాబోయే బోనాల పండుగ దృష్టిలో పెట్టుకొని పోచమ్మ గుడి చుట్టూ గుంతలను పూడ్చి సిమెంట్ ఫ్లోరింగ్ చేయాలని మున్సిపల్ అధికారులకు నాచారం కార్పొరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్ సూచించారు.శుక్రవారం గుడి పరిసరాలను స్వయంగా పరిశీలించి బోనాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ నగర్ నుండి కార్తికేయనగర్ కు వెళ్లే దారిలో నాచారం పెద్దనాలపై కొత్తగా నిర్మించిన వంతెన నిర్మాణ సమయంలో నాలా పక్కనే ఉన్న పోచమ్మ గుడి ముందున్న నాలా రిటైనింగ్ వాల్ కూలిపోవడం జరిగింది.కూలిన రిటైనింగ్ వాల్ స్థానంలో ఆర్ సిసి రిటైనింగ్ వాల్ నిర్మించడం జరిగింది. రాబోయే బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని గుడి చుట్టూ ఏర్పడ్డ గుంతలను పూడ్చి చుట్టూ సిమెంట్ ఫ్లోరింగ్ చేయాలని అధికారులకు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సూచించడం జరిగింది. అలాగే పండుగ లోపల వంతెన ఇరువైపులా రోడ్లు పూర్తి చేయాలని వంతెన పై నుండి రాకపోకలు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,కట్ట బుచ్చన్నగౌడ్ స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## టోలిచౌకిలో 28మంది అక్రమ విదేశీయులు..16 మంది వీసా కాలం పూర్తయినట్లు గుర్తింపు



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 20(సూర్యరేఖ)** గత కొన్ని రోజులుగా నైజీరియన్లు సోమాలియన్లు కారణంగా టోలిచౌకి పారామౌంట్ కాలనీలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయంటూ ఫిర్యాదులు వస్తుండడంతో నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి 300ఇండ్లను తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా డీసీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ...టోలిచౌకి పారామౌంట్ కాలనీలో 28 మంది విదేశీయుల వద్ద సరైన పత్రాలు లేవని,16 మంది వీసా కాలం పూర్తయినట్లు గుర్తించామని తెలిపారు. సరియయిన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు,రెండు కార్లు,ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న కేంద్రాన్ని గుర్తించి సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.అక్రమంగా ఉంటున్న విదేశీయులకు సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికారులకు పంపిస్తామని దీనికి సంబంధించి వారే నిర్ణయం తీసుకుంటారని డీసీపీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పకడ్బందీగా పోలీసింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 250 మంది పోలీసులతో పాటు అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధికి,ఏసీపీలు సుదర్శన్,సయ్యద్ ఫయాజ్,విజయ్ శ్రీనివాస్,మమ్మద్ మునావర్,15 మంది ఇన్స్పెక్టర్లు, 22 మంది ఎస్సైలు తనిఖీలలో పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విన్నవించిన స్థానికులు,నేతలు



**ఉప్పల్,జూన్20 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్,లు శుక్రవారం బీరప్పగడ్డ ప్రాంతంలో పర్యటించి స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా బీరప్పగడ్డ ప్రాంతంలో డ్రైనేజీ,రోడ్ల పరిస్థితి గురించి స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు.డ్రైనేజీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని స్థానిక నేతలు, మహిళలు కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్,కోలా రవికుమార్ గౌడ్, పల్లె రాజ్ కుమార్,కిషన్,దయానంద్,బిక్కు స్థానిక మహిళ నాయకురాలు బీఆర్ఎస్ నాయకులు,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## నందిగామలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ...



**నిజాంపేట,జూన్20(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన మహమ్మద్ బాబా,గెల్లునరేష్,లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో సోమవారం గ్రామ కార్యదర్శి యాదవ లక్ష్మి,గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణానికై ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు నిర్మించాలనే కృచనిత్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడం శుభసూచకమన్నారు.ఇండ్లు లేని వారికి ఇండ్ల నిర్మాణా నికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి,లింగ స్వామి రాజగోపాల్ కారోబార్ నాగరాజు,గేల్లు నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్





**హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్ అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూన్ 20 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హైస్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. హబ్సిగూడ డివిజన్ లోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి,లు విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణిలకు బ్యాచ్ లను,ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటు పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందజేస్తున్నట్లు తెలిపారు.క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమ,ద్వితీయ, తృతీయ శ్రేణిలకు,బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన నిత్యజీవితంలో యోగ ముఖ్య భూమిక పోషిస్తుంది





**ఉప్పల్ భగాయత్ మెట్రో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో యోగ కార్యక్రమం.. హెూమియోపతి కళాశాల ప్రిన్సిపల్,ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగరాజు**

**ఉప్పల్,జూన్ 20(సూర్యరేఖ)** హెూమియోపతి కళాశాల ప్రిన్సిపల్,ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగ రాజు ఆధ్వర్యంలో డాక్టర్ గీతా పర్యవేక్షణ శిక్షణలో ఉప్పల్ భగాయత్ లో భగాయత్ మెట్రో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన నిత్యజీవితంలో యోగ ముఖ్య భూమిక పోషిస్తుందని,మానసిక ప్రశాంతతకు,శారీరిక ఆరోగ్యానికి యోగ ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి తోడ్పడిన డాక్టర్ లింగరాజు,డాక్టర్ గీత వారి సిబ్బందికి అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. యోగ కార్యక్రమంలో మేకల మధుసూదన్ రెడ్డి,జెట్టా సుధాకర్,వాకిటి బుచ్చిరెడ్డి బజారు పాండుగౌడ్ వెంకటయ్యగౌడ్ నర్సిరెడ్డి శ్రీనివాస్,మేకల భాస్కర్ రెడ్డి షామీర్పేట్ యాది రెడ్డి,నాగార్జున రెడ్డి, చంద్రయ్య,రాజవర్ధన్ గుప్తా లింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ప్రకాష్ విద్యాసాగర్ రెడ్డి, మేకల రామిరెడ్డి,శేరి నర్సింహా రెడ్డి లింగారెడ్డి రామయ్య, జీవన్ రెడ్డి కట్ట జనార్దన్ రెడ్డి పోచయ్య ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# యోగా ప్రయోజనాలు తెలిస్తే ఈరోజే మొదలు పెడతారు

## బండారి రాధిక.





**నాంపల్లి,హైద్రాబాద్,జూన్20(సూర్యరేఖ)** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక బృందంతో పాల్గొని యోగా ఆసనాలు వేశారు.ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ...యోగా ప్రయోజనాలు తెలిస్తే ఈరోజే మొదలు పెడతారుని అన్నారు.రాత్రి భోజనం తర్వాత కొన్ని యోగా ఆసనాలు చేయడం వల్ల జీర్ణశక్తి మెరుగవుతుంది.నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటున్నవారు రాత్రి యోగా ద్వారా ఉపశమనం పొందవచ్చుఅని సూచించారు. యోగా శారీరకంగా బలాన్ని అందించడంతో పాటు మానసిక ప్రశాంతతనూ కలిగిస్తుందని తెలిపారు. ఈ యోగా కార్యక్రమంలో అమృత జ్యోతి లక్ష్మి, అరుణజ్యోతి, సునీత,తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి ఆత్మహత్య..



**రాజేంద్రనగర్,జూన్20 (సూర్యరేఖ)** అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదర్‌గూడ కేశవ్ నగర్ కాలనీలో నివాసముంటున్న చంద్రశేఖర్ (25) శుక్రవారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఉదయం తల్లి డోరు తెరిచి చూసేసరికి చంద్రశేఖర్ ఉరేసుకొని కనిపించాడు.ఆమె అరుపులు కేకలు విన్న చుట్టుపక్కల ఉన్నవారు విచ్చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.చంద్రశేఖర్ మృతికి గల కారణాలు ఇంకా తెలియవలసి ఉందని పోలీసులు తెలిపారు.

## ఇరువురి కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..




**నిజాంపేట,జూన్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గడ్డం శ్రావణ్,ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులతో సమాచారం తెలుసుకున్న పేదల పెన్నిధి నిరుపేదల ఆపద్బాంధవుడు మెదక్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దయ హృదయముతో శ్రావణ్ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే గ్రామానికి చెందిన పాతూరి నాగగౌడ్ అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,తన సహచరులతో కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గయ్య ఎల్లం యాదవ్,గుమ్ములమైసయ్య,మెట్టు బాలయ్య,అక్కపల్లి ఎల్లారెడ్డి సాకలి శీను,హబీబ్ దొంతరమైన రాములు,మెట్టు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీరంగనాథ స్వామి కల్చరల్ అసోషియేషన్ లో ఉచిత వైద్య శిబిరం..



**నాంపల్లి,హైద్రాబాద్, జూన్20(సూర్యరేఖ)** జనహిత సేవా ట్రస్ట్, సొసైటి ఫర్ రూరల్ డెవలప్మెంట్ కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో జియాగూడ కుర్మ బస్తీ శ్రీ రంగనాథ స్వామి కల్చరల్ అసోషియేషన్ లో 21 తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2.30 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని జియాగూడ ఇమాంపుర నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్య నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మధిర సత్య నారాయణ మాట్లాడుతూ...ఈ ఉచిత వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే ఇ.సి.జి.,షుగర్ బి.పి.హిమోగ్లోబిన్ ఫిజియోథెరపీ పరీక్షలు ఉచితంగా సేవలు,మందులు లభిస్తాయన్నారు. ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజిషియన్ ఆర్థోపెడిక్ గైనకాలజి పీడియాట్రిక్ సంబంధిత డాక్టర్లు అందుబాటులో ఉంటారని,పరిసర ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరం సేవలు సద్వినియోగం చేసుకోవాలని మధిర సత్యనారాయణ సూచించారు.

సూర్య


# వ్యవసాయ విద్య గ్లోబల్ హబ్ గా భారత్










**భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్సీ.అగ్రవాల్**

**రాజేంద్రనగర్,జూన్20(సూర్యరేఖ)** రోజు రోజుకు పెరుగుతున్న ప్రమాణాల నేపథ్యంలో భారత వ్యవసాయ విద్య ప్రపంచ గ్లోబల్ హబ్ గా ఎదుగుతుందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్సీ అగ్రవాల్ అన్నారు.విక్షిత్ భారత్,ఆత్మ నిర్భర భారత్ లో వ్యవసాయ విద్య భాగస్వామ్యం చాలా ముఖ్యమని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాల వేదికగా జరిగిన "వ్యవసాయ విద్య,అవకాశాలు పై వర్క్ షాప్" కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రపంచ దేశాలు భారతీయ వ్యవసాయ విద్య వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు.ఆవిష్కరణల వైపు విద్యార్థులు మొగ్గ చూపాలని కోరారు.భారత్ 5 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగటంలో వ్యవసాయ ఆధారిత అంకుర పరిశ్రమల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అనువర్తనాలతో భవిష్యత్తులో గ్రామీణ విప్లవం వస్తుందని,రైతుల ఆదాయ మార్గాలు పెరుగుతాయని తెలిపారు. 2029 నాటికి 24.8 శాతం సిజిఏఆర్ తో 6.58 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన అవకాశాలు ఈ రంగంలో ఉంటాయని తెలిపారు.ముడి పరిశ్రమగా దేశం లోని అనేక రంగాలకు ఆధారంగా వ్యవసాయమే ఇప్పటికీ, భవిష్యత్తులో కూడా ఉంటుందని అన్నారు.పండ్లు, మాంసం ఉత్పత్తులకు వినియోగదారులు ఎక్కువగా ఆసక్తి చూస్తున్నారని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి అని అన్నారు. 2040 నాటికి 17.7 లక్షల వ్యవసాయ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, 8 శాతం పైగా ఉద్యోగ అవకాశాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్న అని తెలిపారు. వ్యవసాయదారిత ఒకేషనల్ కోర్సుల కు సైతం అవకాశాలు బాగా ఉన్నాయని అన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఎంటర్టెన్యూర్షిప్ యూత్ స్కిల్స్,పారిశ్రామిక రంగాలలో విద్యార్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఢిల్లీలోని పలు పాఠశాలలో 6,7,8 తరగతులలో ఒక వారం వ్యవసాయ కోర్సు పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైందని దీంతో వ్యవసాయం రైతు పట్ల గౌరవం,వ్యవసాయ గొప్పతనం విద్యార్థి దశ నుంచే తెలిసిందని,దేశమంతా ఈ పథకం ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.భారతీయ పరిశోధన మండలి, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.భారతీయ వ్యవసాయ విద్యా ప్రమాణాలు ప్రపంచంతో పోటీపడే విధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. డాక్టర్ అగర్వాల్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ గా ఉన్న కాలంలో విశ్వవిద్యాలయాలకు అనేక నిధులు అందాయని డాక్టర్ రాజిరెడ్డి,తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్కే మాతూర్,నారం డైరెక్టర్ డాక్టర్ లాల్, ఎన్ బిపిజిఆర్ డైరెక్టర్ డాక్టర్ శరవనన్,వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ భగవాన్,డీన్ డాక్టర్ చీనా కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు,డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ శ్రీనివాసన్,డాక్టర్ పి.ప్రశాంత్ డాక్టర్ సైదయ్య, శాస్త్రవేత్తలు ప్రొఫెసర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉండాలి..





**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూన్20(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ లోని బీఆర్ఎస్ కార్యకర్తలు బిందు ప్రీతి,ఆర్థిక పరిస్థితి బాగాలేదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ద్వారా తెలుసుకున్నారు. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి,లు వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయమైనా ప్రభుత్వం ద్వారా చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు గుడి మధుసూదన్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రామాయంపేట కళాశాల మైదానానికి "విష్ణు సీడ్స్" చేయూత

**వాకర్స్ కోసం15 ఎల్ఈడీ లైట్ల బహుకరణ...**

**రామాయంపేట,జూన్20(సూర్యరేఖ)**

రామాయంపేట కళాశాల మైదానంలో వాకింగ్ చేసే వారి సౌకర్యార్థం విష్ణు సీడ్స్ సంస్థ 15 ఎల్ఈడీ లైట్లను బహుకరించింది. తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే వారికి వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విష్ణుసీడ్స్ తరపున పబ్బ చంద్రం దాతృత్వాన్ని ప్రదర్శించారు. గత కొంత కాలంగా కళాశాల మైదానంలో ఉన్న ఎల్ఈడీ లైట్లు పనిచేయడం లేదు.ఈ విషయాన్ని స్థానికులు మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎల్ఈడీ లైట్లు అందుబాటులో లేవని, వాటిని సమకూర్చడానికి కొంత సమయం పడుతుందని అధికారులు తెలియజేశారు.ఈ క్రమంలో వాకింగ్ చేసే వారి ఇబ్బందుల గురించి విష్ణు సీడ్స్ అధినేత పబ్బ చంద్రం దృష్టికి వెళ్లగా,ఆయన వెంటనే స్పందించారు.సుమారు రూ.11,000 వ్యయంతో 13 ఎల్ఈడీ లైట్లను బహుకరించారు.ఈ సందర్భంగా పబ్బ చంద్రం మాట్లాడుతూ... తెల్లవారుజామున,రాత్రి వేళల్లో వాకింగ్ చేసే వారికి ఈ లైట్లు సౌకర్యంగా ఉంటాయని



తెలిపారు.అలాగే, శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఈ లైట్లు ఉపయోగపడతాయని వివరించారు.మైదానంలో వెలుతురు ఏర్పాటుకు సహకరించిన పబ్బ చంద్రంకు స్థానిక క్రీడాకారులు మార్నింగ్ ఈవినింగ్ వాకర్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుతో కళాశాల మైదానంలో వాకింగ్ చేసే వారికి మెరుగైన వాతావరణం ఏర్పడనుంది.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం రామాయంపేట అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి, సభ్యులు నవాత్ నవీన్,మధునాల స్వామిగౌడ్, యాద నాగరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా యోగాలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్,జూన్20(సూర్యరేఖ)**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎల్బీ స్టేడియంలో కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో నిర్వహించే కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రామంతపూర్ 9వ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,మేడ్చల్ ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ సంకూరి కుమారస్వామి,ఉలుగొండ నారాయణదాసు,వేముల తిరుపతయ్య పడిగం నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ..



**శివంపేట,జూన్ 20 (సూర్యరేఖ)**శివంపేట మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన సీనియర్ విలేఖరి శేరిపల్లి స్వాతి- నరేష్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శివంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శేరిపల్లి నరేష్ దంపతులు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులతో పాటు ఒక్కొక్కరికి 5 కేజీల సన్నబియ్యంను అందజేశారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ...గత మూడు నెలల నుంచి తమకు వేతనాలు రావడం లేదని,ఈ విషయం తెలుసుకున్న నరేష్ దంపతులు వారి పెండ్లి రోజు సందర్భంగా మాకు బియ్యంతో పాటుగా నిత్యవసర సరుకులు అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు.ఆ భగవంతుడి ఆశీర్వాదాలతో నిండు నూరేండ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్న మన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి,సీనియర్ ప్రెస్ క్లబ్ సభ్యులు,తదితరులు ఉన్నారు.

## యోగా శరీరం మనస్సును ఏకం చేస్తుంది..

**బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ ఆధ్యధ్యక్షులు దేవర వంశీ**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్20 (సూర్యరేఖ)** ఎల్బీ స్టేడియంలో కేంద్ర మంత్రి,తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ ఆద్యధ్యక్షులు దేవర వంశీ బృందంతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆలోచనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించగా,దీనికి భారీ మద్దతు లభించిందన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తన 69వ సెషన్‌లో డిసెంబర్ 11,2014న అధికారికంగా తీర్మానాన్ని ఆమోదించిందని,అప్పటి నుండి, ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రయోజనాలను ప్రోత్సహించడానికి ఏటా జూన్ 21ని పాటిస్తున్నారని తెలిపారు.యోగా శరీరం మనస్సును ఏకం చేయడం ద్వారా ఆలోచనను చర్యతో సమన్వయం చేయడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ఆరోగ్యకరమైన,శ్రద్ధగల జీవన విధానం వైపు యోగ ప్రేరేపిస్తుందన్నారు.

## గోల్కొండ బోనాలకు కవితకు ఆహ్వానించిన కుమ్మర్లు



**రాజేంద్రనగర్,జూన్ 20(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయానికి చిహ్నమైన గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని రాష్ట్ర కుమ్మర్ల గోల్కొండ బోనాల ఉత్సవాల కమిటీ సభ్యులు జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవితను శుక్రవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఆహ్వాన పత్రికను అందజేశారు.ఆషాఢ మాసంలో జరిగే చారిత్రాత్మక గోల్కొండ బోనాలకు హాజరై అమ్మవారి పూజ కార్యక్రమాలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలం.. ఆసక్తి చూపని కోనుగోలుదారులు...

బహిరంగ మార్కెట్ ధర కంటే ఎక్కువగా ధర నిర్ణయించడంతో,ముందుకు రాని కొనుగోలుదారులు

15 ప్లాట్లకు గాను చివరగా ఒక ప్లాట్ విక్రయం..

వేలం పాటలో ఓ ప్లాటు చదరపు గజం రూ.46500 పలికింది..

కొంత స్థలం కోర్టు కేసులో ఉండడంతో మరి కొంతమంది వెనకడుగు..





**రాజేంద్రనగర్,జూన్ 20(సూర్యరేఖ)**మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ బోర్డు గృహకల్ప అధికారులు ఓపెన్ ప్లాట్లకు వేలం పాట నిర్వహించారు.ఎస్టేట్ ఆఫీసర్ విమల, ఈఈ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ కాలనీలో సుమారు 3790 గజాలలో 15 ఓపెన్ ప్లాట్లుగా విభజించి రూ 45 వేలకు గజం ధరను నిర్ణయించారు. ఆసక్తి గల వారు ఉదయం 11 గంటల లోపు రూ.5లక్షల డీడీ అధికారులకు అందించి వేలం పాటలో పాల్గొనాల్సి ఉండగా ఆ సమయానికి అక్కడికి ఎవరు రాలేరు.కేవలం ఇద్దరు మాత్రమే డీడీ కట్టి పాటలో ఉన్నారు.వేలం పాటలో పాల్గొనాలంటే కనీసం ముగ్గురు సభ్యులు ఉండలన్న బైలాస్ ప్రకారం వేలం నిలిచిపోయింది.పై అధికారుల ఆదేశాలతో డీడీలు కట్టిన ఇద్దరితో సాయంత్రం వేలంపాట నిర్వహించారు.చివరగా ఒక్క ప్లాట్ కు వేలం పాట జరిగింది.స్థానికులు ఒగం ప్రవీణ రూ.46500కు గాను పాట పాడి ప్లాట్ నెంబర్ 15 సొంతం చేసుకున్నారు.ఒపెన్ మార్కెట్ రేటు రూ.35 వేలు ఉన్నప్పటికి హౌసింగ్ బోర్డు వేలం రూ.45 వేలు ఉన్నందున ఎవరు ముందుకు రాలేదని స్థానికులు పేర్కొన్నారు.ప్లాటు రేట్లు తక్కువగా చేస్తే అన్ని విక్రయించవచ్చని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**-వేలం పాటలో మొగ్గు చూపని కొనుగోలుదారులు..**

హౌసింగ్బోర్డు కాలనీ ఏర్పడి సుమారు 30 సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి మౌళికవసతులు లేవు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లు,వీధి లైట్లు సరిగా లేకపోవడం,జీహెచ్ఎంసీ వారు పారిశుద్యం చేయలేకపోవడం వంటివి కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నందున కొంత స్థలం కోర్టుకేసులో ఉన్నట్లు స్థలం ఇంకా ఇలాంటి పరిష్కారానికి నోచుకోకపోవడంతో ప్లాట్లను కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదు.

**-కోర్టు కేసు విషయం తమకేమీ తెలియదు.. ఈఈ వెంకటేశ్వర్ రెడ్డి**

హౌసింగ్ బోర్డ్ కాలనీలో విక్రయానికి పెట్టిన 15 ప్లాట్ లలోని కొంత స్థలానికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్ లో ఉందని కాటేదాన్ కు చెందిన సానెం రాజుగౌడ్ అధికారులకు వివరించారు.కోర్టుకేసుకు సంబంధించిన పత్రాలను సైతం సమర్పించారు.కోర్టు కేసు పెండింగ్లో ఉన్న విషయం తమకేమీ తెలియదని హౌసింగ్ బోర్డ్ గృహకల్ప ఈఈ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్





**రాజేంద్రనగర్,జూన్ 20(సూర్యరేఖ)**దేశంలో పుట్టిన యోగా విశ్వ వ్యాప్తం కావడంతో భారతీయులందరికీ గర్వకారణమని,యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో కేంద్ర మంత్రి,తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వై.శ్రీధర్ హాజరై మాట్లాడుతూ... యోగా మన ప్రాచీన సంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన బహుమతి అన్నారు.యోగా మనసు శరీరం ఆలోచన,క్రియల ఐక్యతను సూచిస్తుందని తెలిపారు.యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని,ఇది మీతో, ప్రపంచంతో,ప్రకృతితో ఏకత్వం అనే భావనను కనుగొనే మార్గం అని అన్నారు. ప్రతీ వ్యక్తిత్వాన్ని, వికాసానికి యోగా ఎంతో గొప్పగా సహాయపడుతుందని ఏకాగ్రతను జ్ఞాపకశక్తిని పెంచుతుందని వై.శ్రీధర్ అన్నారు. ప్రతీ మనిషి తన దైనందిన జీవితంలో యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక రోగాలైనా బిపి,షుగర్ అల్సర్,అస్తమా వివిధ రకాల నొప్పుల నుండి విముక్తి కలుగుతుందని తెలిపారు.ప్రతీ వ్యక్తి యోగా పట్ల అవగాహనను పెంపొందించుకొని మానసికంగా,శారీరకంగా ఉన్నతగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,సినీ ప్రముఖులు,తదిరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సమస్యలపై బిజెపి నాయకులు సమావేశం..




**రామాయంపేట,జూన్20 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రామాయంపేట మున్సిపాలిటీ సమస్యలపై ముఖ్య కార్యకర్తలతో పట్టణ అధ్యక్షుడు శీలం అవినాష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీ సమస్యల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా దీనికి సంబంధించిన కార్యచరణ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.రామాయంపేట స్పెషల్ ఆఫీసర్ గా ఆర్డీవో రమాదేవిని నియమించినప్పటికీ పట్టణంలో సమస్యలు అలాగే ఉండిపోయయని తెలిపారు.ప్రస్తుత వర్షాకాలంలో డ్రైనేజ్ వాటర్ రోడ్డుపైకి వచ్చి ప్రజలకు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ మురుగునీరు సిద్దిపేట రోడ్డులో గల డివైడ్ దగ్గర నీళ్లు నిలిచిపోవడం,గాంధీ రోడ్డులోని శ్రీరామ మెడికల్ షాప్ దగ్గర మురుగునీరు బయటకు రావడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా అక్కల బస్తీలో డ్రైనేజీ బ్యాక్ వాటర్ రావడంవల్ల నీరు ఇండ్లలోకి వస్తుందని కాబట్టి ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందని కోరారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు మన్నె ప్రవీణ్,రాజు,అక్కల అనిల్,పట్టణ ఉపాధ్యక్షుడు భరత్,భాజపా సీనియర్ నాయకులు రాగి రాములు,చిన్నమైన శ్రీనివాస్ వెలుముల సిద్ధరాములు,శంకర్ గౌడ్,కటికె కార్తీక్ భూత్ అధ్యక్షులు,బాజాపా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ 18వ వార్షికోత్సవం..

ప్రత్యేక పూజలు చేసిన భక్తులు..



**రాజేంద్రనగర్,జూన్20(సూర్యరేఖ)** పోచమ్మతల్లి ఆశీస్సులే తమకు శ్రీరామరక్ష అని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. రాజేంద్రనగర్ చౌరస్తాలోని శ్రీశ్రీశ్రీ మాతా పోచమ్మ దేవాలయం18వ వార్షికోత్సవన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వార్షికోత్సవ ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ. అమ్మవారి అనుగ్రహంతో రాజేంద్రనగర్ అన్ని రకాలుగా బాగుందన్నారు. దైవ చింతన ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.మనసుకు నచ్చిన దేవుని సన్నిదికి వెళ్లి దర్శించుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.పోచమ్మతల్లి అందరినీ చల్లగా దీవించాలని,ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మ వారు కృప చూపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాంబాబు,యాదగిరి జోగి రవి బాబురావు, వేణుగోపాల్ నవీన్,రఘు ముదిరాజ్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారికి 'బి'పాజిటివ్ రక్తం అందజేత..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు




**కామారెడ్డి,జూన్20(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రుశ్విక (7) సంవత్సరాల చిన్నారి తల సేమియా వ్యాధితో బాధపడుతుంది.ఆ చిన్నారికి ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ 'బి'పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తం హైదరాబాద్ లో లభించలేదు.దీంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ను సంప్రదించారు.వెంటనే వారికి కావలసిన 'బి'పాజిటివ్ రక్తాన్ని తల సేమియా సికిల్ సెల్ సొసైటీ ద్వారా సకాలంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 250 మంది చిన్నారులు భయంకరమైన తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని,వారి ప్రాణాలను కాపాడాలంటే వారికి జీవితాంతం 15 రోజులకు ఒక యూనిట్ రక్తాన్ని అందజేయాలని తెలిపారు.లేకపోతే వారి ప్రాణాలను కోల్పోయే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు,అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాల ఏర్పాటు చేస్తూ వారి ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

## రోషన్ కుటుంబాన్ని పరామర్శించిన వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వారి కుమార్తె త్రిష



**అందోల్,జూన్20(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మామిడిపల్లి రోషన్ కుటుంబానికి అండగా ఉంటామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా,వారి కూతురు త్రిష దామోదర మొహమ్మద్ అబ్దుల్ రహిమాన్ లు అన్నారు. శుక్రవారం రోషన్ కుటుంబాన్ని వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రోషన్ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని అన్నారు.ఏదైన సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.రోషన్ మాట్లాడుతూ..మంత్రి దామోదర రాజనర్సింహ ధరణి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

# అస్తవ్యస్తంగా మేడ్చల్ శానిటేషన్ వ్యవస్థ

## చెత్త సేకరణకు సైతం డబ్బులు వసూలు చేస్తున్న వైనం..

## తుమ్మ చెరువు ఉసురుతీస్తున్న శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం..

## డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం..

## దోమల నివారణపై పట్టించుకోని శానిటేషన్ అధికారులు..









**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 20(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని,మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ఆయా వార్డులలో గల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శానిటేషన్ వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన పురపాలక శాఖ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ విధులలో నిర్లక్ష్యం కారణంగా శానిటేషన్ వ్యవస్థ మరింత అద్వానంగా తయారైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన పురపాలక సంఘం కమిషనర్ చర్యలు తీసుకోకపోవడంతో సమస్య మరింత జటిలంగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇటీవల మేడ్చల్ పురాపాలక సంఘం పరిధిలోని పూడూరు గ్రామ పంచాయతీ రాయిలాపూర్ గ్రామపంచాయతీని విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే..ఇప్పటికే పురపాలక సంఘం పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలలో దాదాపుగా పారిశుధ్య సమస్య,మురుగునీరు వ్యవస్థ,చెత్త సేకరణ విషయంలో తీవ్రమైన జాప్యం నెలకొందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ఉన్న ప్రాంతాలకు శానిటేషన్ సిబ్బంది సరిపోవడం లేదని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా పూడూర్ రాయిలాపూర్ గ్రామాలలో పారిశుధ్య సమస్యను పరిష్కరించడం మరింత జటిలంగా మారినట్లు కాంట్రాక్టు సిబ్బంది చెబుతున్నారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ నిర్లక్ష్యంతో సకాలంలో తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకపోవడంతో శానిటేషన్ మరింత లోపించి చాలా ప్రాంతాలలో దుర్గంధం వెదజల్లుతుందని పలు కాలనీలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకోవాల్సిన కమిషనర్ సమగ్రమైన ప్రణాళికలతో ముందుకు పోకపోవడంతో సమస్య మరింత జటిలమైందని ఇప్పటికైనా సంబంధిత యంత్రాంగం కల్పించుకొని సమగ్రమైన చర్యలు చేపట్టి శానిటేషన్ ను సమగ్రంగా నిర్వహించి పరిశుభ్రతను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**-చెత్త సేకరణకు సైతం డబ్బులు వసూలు చేస్తున్న వైనం..**

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో చెత్త సేకరణకు నెలకు ఇంటింటికి రూ.80లు వసూలు చేస్తున్న చెత్త సేకరణ రెండు మూడు రోజులకు ఒకసారి,కొన్ని కాలనీలలో వారానికి ఒకసారి మరికొన్ని చోట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. తద్వారా పారిశుధ్యం పూర్తిగా లోపించి అపరిశుభ్రత వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నాయని వైద్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**తుమ్మ చెరువు ఉసురుతీస్తున్న శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం..**

నీరు లేని మనిషిని సమాజానికి ఊహించుకోవడం దుర్లభం.ముఖ్యంగా చెరువులు కుంటలు నదులను కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రజలు అధికారులపై ఎంతైనా ఉంది. అలాంటిది సేకరించిన చెత్తను తుమ్మ చెరువు లాంటి చెరువులలో వేయకుండా అలాగే మురుగు నీటిని చెరువులలో కలపకుండా చేయడం ద్వారా చెరువులు తమ ఉనికిని కోల్పోకుండా చెరువులలో ఉన్న నీరు స్వచ్ఛందంగా ఉంటుంది.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెరువులు, కుంటలు నదుల పరిరక్షణ కొరకు హైడ్రా వంటి సంస్థను రంగంలోకి దించి పరిస్థితులను చక్కబెడుతుంటే దానికి పూర్తి భిన్నంగా మేడ్చల్ కమిషనర్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్,సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం విడ్డూరం.

**డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం..**

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ ఆస్తవ్యస్తంగా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దీనికి ప్రధాన కారణం




వారంలో రెండు మూడు రోజులు మురుగునీరు వ్యవస్థ రోడ్లపైనే పారుతూ దుర్గంధం వెదజల్లుతున్న సమగ్రమైన చర్యలు తీసుకోవడంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తద్వారా పారిశుద్యం లోపించి పరిశుభ్రత మరింత కుంటుపడుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా మేడ్చల్ పురపాలక సంఘ కమిషనర్ కార్యాలయానికి పరిమితం అవుతున్నారు తప్ప కాలనీలో తిరగడం లేదని, సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోకపోవడంతోనే శానిటేషన్ వ్యవస్థ మరింత కుంటుపడిందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితులు మారాలంటే చెత్త సేకరణ రోజువారికి జరుగుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమలు వ్యాప్తి చెందకుండా సమగ్రమైన చర్యలు తీసుకోవడం ద్వారా పరిసరాలు మరింత పరిశుభ్రంగా తయారవుతాయని తద్వారా ప్రజల ఆరోగ్యాలు సైతం మెరుగ్గా ఉంటాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**-దోమల నివారణపై పట్టించుకోని శానిటేషన్ అధికారులు..**

మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో సకాలంలో శానిటేషన్ పనులు పూర్తి చేయకపోవడంతో శానిటేషన్ లోపించి దోమలు అధికంగా ఉన్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘం పరిధిలోని వార్డులలో పారిశుద్యంను మరింత అభివృద్ధి చేసి పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచడం చేత దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ తో పాటు సంబంధిత చర్యల ద్వారా దోమల బెడదను అరికట్టవచ్చని ప్రజలు అంటున్నారు.

## సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

**పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు**




**రాజేంద్రనగర్,జూన్ 20(సూర్యరేఖ)** గణేష్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్, యూనిఫాములను పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సానెం రాజుగౌడ్,బాస శ్రీనివాస్,పులిజాల వివేకానంద బొల్లి గట్టయ్య,లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లిష్ మీడియం బోధిస్తున్నారని,ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు,రెండు జతల యూనిఫాం, వారానికి మూడు సార్లు కోడిగుడ్డుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతోపాటు ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తుందని చెప్పారు.నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో యోగా దినోత్సవం కార్యక్రమాలు

**మై భారత్ మేరా భారత్,స్థానిక యువజ్యోతి యోగా విన్యాసాల కార్యక్రమం**

**బాలుర పాఠశాలలో యోగా కార్యక్రమం**



**రామాయంపేట,జూన్20(సూర్య రేఖ)**రామాయంపేట పట్టణంలో గత 30 సంవత్సరాలుగా యోగా కార్యక్రమాలు యోగాను అభ్యసించే అభ్యాసకులు జాతి అంతర్జాతీయ స్థానాల్లో అద్భుతంగా ప్రతిభ చూపి ప్రతి సంవత్సరం జరిగే ప్రపంచ యోగ దినోత్సవానికి నాంది పలుకుతున్నారు.ఈ సంవత్సరం సైతం యోగ ప్రపంచ దినోత్సవం కార్యక్రమంలో స్థానిక యువజ్యోతి గత 40 సంవత్సరాలుగా యోగ ప్రచారంతో పాటు అనేకమంది విద్యార్థులకు పాఠశాలల్లో యోగాను ప్రచారం చేయడంతో పాటు ర్యాలీలు తీయడం,దాని ద్వారా యోగ అని తెలిపారు.అందులోని భాగంగా జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో యువజన ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ పాఠశాలలో యోగాసనాల ప్రదర్శన కొనసాగుతుందని యోగ అభ్యాసకులు సత్యనారాయణ తెలిపారు.ఇందులో భాగంగా గత వారం రోజులుగా చిత్తారమ్మ,గుడి వేద అభ్యాస విద్యార్థులకు ఆల్ఫాబెట్స్ పాఠశాల విద్యార్థులకు యోగా సాధనాలు నేర్పుతున్నట్లు అని చెప్పారు. శనివారం మంకాలమ్మ గుడి వద్ద ఆల్ఫాబెట్స్ విద్యార్థుల చేత యోగా దర్శన కార్యక్రమం ఆయన తెలిపారు.

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం




**కామారెడ్డి,జూన్20(సూర్య రేఖ)** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో యోగ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యోగ గురుజి బండి రాములు ఒక ప్రకటనలు తెలిపారు.కావున యోగ ప్రియులందరికీ హిందూ బంధువులందరికీ యోగధాన్యం ద్వారా జ్ఞానం పరిపూర్ణమైన ఆరోగ్యం ఆనందం ఐశ్వర్యం పొందాలని కోరుతూ యోగ గురువులచే ఏర్పాటు చేసిన యోగ మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడిమెట్ స్వామీజీ శ్రీ,సద్గురు మహాదేవ స్వామీజీ వస్తున్నట్లు ఆయన తెలిపారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెహర్ బాబా గార్డెన్ లో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని కావున హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని యోగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యోగా గురూజీ బండి రాములు తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.

## రాయికోడ్ మండలం కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు

**కట్టలు తెంచుకుంటున్న కార్యకర్తల ఆగ్రహం**

**అయోమయంలో కాంగ్రెస్ క్యాడర్**



**అందోల్,జూన్ 20(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో అయోమయంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ పార్టీకి పనీచేసిన వాళ్లను పట్టించుకునే నాధుడే కరువయ్యడు.రెండు గ్రూపులుగా రాయికోడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ పనీ చేస్తుంది కానీ లోకల్ బాడీ ఎన్నికల్లో ఏ ఒక్కరు కార్యకర్తలు కూడా కష్టపడి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే అవకాశాలు చాలా తక్కువగా వున్నాయి.అలాగే కొన్ని గ్రామాలలో పోలోంగ్ బూతులలో కూర్చోడానికి ఏజెంట్ లు కూడా దొరికే పరిస్థితి లేదు.పార్టీ కష్టాల్లో ఉన్నపుడు పనిచేసిన ఒక్క కార్యకర్తకు కూడా మండలంలో వున్నా లీడర్లు అందుబాటులో లేకపోవటంతో చాలా గందరగోళం ఉందని,క్యాడర్ ఏం చేయాలో తెలియక గప్ చుప్ గా ఇంట్లో కూర్చుని కూలి నాలి చేసుకొని తెచ్చిన అప్పులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నికల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపుకు పని చేసిన వాళ్లకు సరైన ప్రాధాన్యం లేదు,కావున వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మండలంలో వున్న సమస్యను వెంటనే తీర్చి అందరిని ఏక తాటిపై తీసుకోని రావాలని ఆశిస్తున్నారు.వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో అందరు కలిసికట్టుగా పనీ చేసేలా గ్రూపు రాజకీయాలను స్వస్తి చెప్పాలని కార్యకర్తలు కొందరు సీనియర్ నాయకులు సైతం కోరుకుంటున్నారు. ఎక్కడ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు గాని,సీఎం రిలీఫ్ ఫండ్,కల్యాణ లక్ష్మి,షాదీమురాక్ ఇలా ఏ ఒక్క కొత్త పతకం వచ్చిన వారు మాత్రమే దర్శనమిస్తాయి.ఇప్పటికైనా యువతకు ఆదేశాలు ఇచ్చి కొందరు నాయకుల ఆటలకు స్వస్తి చెప్పాలని,కార్యకర్తలు,అభిమానులు కోరుతున్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు




**వర్షాకాలం నేపథ్యంలో చెట్లను నరికివేసిన అధికారులు..**
**నరికి వేసిన చోటే చెట్ల కొమ్మలను పడేయడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు..**
**తొలగించాలని మున్సిపల్ అధికారులను..కోరితే పట్టించుకోని వైనం**
**చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరుతున్న స్థానికులు**



**రాజేంద్రనగర్,జూన్20(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో చెట్లను నరికివేసే పనిని ముందేసుకున్న అధికారుల నిర్లక్ష్య ధోరణితో విద్యుత్ను అడ్డగోలుగా తీసివేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారు.ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దుకాణాల ముందు అడ్డదిడ్డంగా విద్యుత్ శాఖఅధికా రులు చెట్లను నరికి పడేసి వెళ్లిపోయారు. వాటిని ఎవరు తొలగిస్తారని ప్రజలు ప్రశ్నిస్తే మున్సిపల్ అధికారులు తొలగిస్తారంటూ చేతులు దులిపేసుకున్నట్లు స్థానికులు మండిపడ్డారు. మున్సిపల్ అధికారులను అడిగితే చెట్లు నరికి వేసిన వారే తొలగిస్తారంటూ తప్పించుకుంటున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. దీంతో విరిగిన చెట్ల కొమ్మల కారణంగా స్థానికంగా దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల బారిన పడుతున్నామని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని,స్థానికులు విద్యుత్ శాఖ ఉన్నత అధికారులను కోరుతున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం




**ఉప్పల్,జూన్ 20(సూర్యరేఖ)**శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 21వ తేదీ శనివారం11కెవి భగాయత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ విద్యుత్ శాఖ ఏ.ఈ.బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో ఉప్పల్ బాగాయత్,ఆరెంజ్ ఆర్త్ లైన్,ఎస్.ఎస్. కన్స్ట్రక్షన్స్,హెచ్ఎండిఏ లేఔట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.11 కెవి శాంతినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ఆ సమయంలో బాలాజీ నర్సింగ్ హోమ్,విజయపురి కాలనీ,యాంకర్ స్కూల్ లైన్,శాంతినగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.11 కెవి సత్యానగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.ఆ సమయంలో సత్యనగర్,శాంతినగర్,ట్రే కలర్ అపార్ట్మెంట్స్ వెంకటేశ్వర కాలనీ,ఆదిత్య హాస్పిటల్,మైఫిల్ హోటల్,నల్ల పోచమ్మ టెంపుల్ లైన్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

**చిలుకానగర్ సెక్షన్ పరిధిలో..**

చిలుకనగర్ విద్యుత్ శాఖ సెక్షన్ పరిధిలో శాఖపరమైన మరవత్తుల కారణంగా మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ.వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.ఆ సమయంలో వీరారెడ్డికాలనీ ఇందిరానగర్,జ్యోతి నగర్,అన్నపూర్ణ కాలనీ కమలనగర్,సిసిఎంబికాలనీ తదిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

# భూభారతికి పోటెత్తిన దరఖాస్తులు..




**చివరి రోజు కావడంతో భారీగా తరలివచ్చిన రైతులు..**



**రామాయంపేట,జూన్20 (సూర్యరేఖ)** గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న భూసమస్యలకు పరిష్కార మార్గం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది.అందులో భాగంగా రైతులు తమ సమస్యలను విన్నవించుకోవడానికి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగింది.పైలట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు..మండలాలలో రెవెన్యూ సదస్సులను పూర్తి చేయడం జరిగింది.శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సులో చివరి రోజు కావడంతో ఆయా మండల కేంద్రాల్లో రైతులు దరఖాస్తులు చేయడానికి పోటెత్తారు..అందులో భాగంగా రామాయంపేట పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు భారీ ఎత్తున రైతులు తరలివచ్చి తమ భూ సమస్యలపై దరఖాస్తులు చేశారు. రామాయంపేట పట్టణంలో ఉన్న రైతు వేదిక నందు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ. రామాయంపేట మండల వ్యాప్తంగా 16 గ్రామాల నుండి ఇప్పటి వరకు మొత్తం1854 దరఖాస్తులు వచ్చాయన్నారు. రెవెన్యూ సదస్సులో ప్రజలు సానుకూలంగా స్పందించి దరఖాస్తులు చేసుకున్నారని చాలా సంతోషంగా ఉందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 45 రోజుల్లోగా పరిష్కారం చేస్తామన్నారు. రామాయంపేట పట్టణంలో ఉన్న 1421 సర్వే నెంబర్ లో రెవెన్యూ ఫారెస్ట్ భూములు కోర్టు కేసులు నడుస్తున్నాయని వాటిని ఉన్నతధికారుల ఆదేశాల మేరకు తదుపరి భూసమస్యలు ఏమైనా ఉంటే తాము పరిష్కరం చేస్తామన్నారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల లో ప్రశాంతంగా రెవెన్యూ సదస్సులకు ప్రజలు సానుకూలంగా స్పందించి దరఖాస్తులు చేసుకున్నందుకు ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ గౌస్ మైయినోద్దీన్ రూరల్ ఆర్ఐ గోపి,రెవెన్యూ అధికారులు పట్టణ ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు



**కామారెడ్డి,జూన్20(సూర్య రేఖ)**కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.ప్రజలకు సేవ చేస్తామంటూ వచ్చి గెలిచిన తర్వాత కొంతమంది ప్రజా ప్రతినిధులు పాలన వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నారు.ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు అది విస్మరించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.అక్రమ సంపాదనకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలకు అడ్డగోలు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఇలా జిల్లా వ్యాప్తంగా అడుగడుగునా అక్రమ నిర్మాణాలు వెలుస్తూ పాలన వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. సామాన్యులపై ప్రతాపం చూపిస్తూ అక్రమ నిర్మాణం అంటూ కూల్ చేస్తున్న చేస్తున్న అధికారులు అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులపై మాత్రం నోరు మొదపడం లేదు పోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.కామారెడ్డి జిల్లాలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా వెలుస్తున్నాయి అనుమతులకు మించి నిర్మాణాలు చేస్తున్న కొందరు ప్రజా ప్రతినిధులు ముసుగులో సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు.దీంతో కామారెడ్డి జిల్లాలో అడుగడుగున అక్రమ నిర్మాణాలు నిలుస్తుండగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేయడంతో రహదారులు ఇరుకుగా మారి నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మధ్యతరగతి ప్రజలు చేపట్టే చిన్న చిన్న కట్టడాలు నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించే మున్సిపల్ సిబ్బంది బహుళ అంతస్తులు నిర్మించే బడ నాయకుల పట్ల మరోలా వ్యవహరించడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణాలపై వృధా శీనన్న వ్యవహరిస్తూ అరికట్టకపోవడంతో పట్టణంలో అడ్డగోలుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపేదెవరని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ శాఖ అధికారులు అందుబాటు లోకి రాకపోవడం విమర్శలకు బలం చేకూరుతుంది.ఇప్పటికైనా సంబంధిత మున్సిపాల్సిన అధికారులు తగిన చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమంగా ముందుకు సాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు



**శివంపేట,జూన్20(సూర్య రేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రైతు సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమంగా ముందుకు వెళ్తున్న కార్యక్రమం భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శివంపేట్ మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కమలాద్రి చారి గ్రామస్థులతో మాట్లాడి భూ సంబంధిత సమస్యలను తెలుసుకున్నారు.భూ నమోదులు,రికార్డులు సర్దుబాటు,వాస్తవికంగా భూములపై ఉన్న హక్కుల విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ. రెవెన్యూ సదస్సులో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది రైతులకు ఎల్లవేళలా కృషి చేస్తుందని,ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.రెవెన్యూ సదస్సులో భాగంగా ఈరోజు శివంపేట మండల కేంద్రంలో 317 దరఖాస్తులు మండలంలో అన్ని గ్రామాలలో 2658 దరఖాస్తులు వచ్చాయని రెవెన్యూ సిబ్బంది తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట తహసీల్దార్ కమలాద్రి చారి,రెవెన్యూ సిబ్బంది,గ్రామస్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో రికార్డుల యోగ

**విశాఖపట్టణం :** చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025కు ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగరతీరంలో లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. 'యోగా ఫర్ వన్ ఎర్త్-వన్ హెల్త్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. యోగాంధ్రతో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో 26 కిలోమీటర్లు పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. యోగా మన జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో ఆఫ్లైన్, ఆన్లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.యోగా వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఒక మ్యాట్, టీషర్టులు ఇవ్వనున్నారు. ఇక యోగాడే నేపథ్యంలో విశాఖలో అణువణువు నిఘా పెట్టారు పోలీసులు. కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణ జరుగుతుంది. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ రోడ్‌లో అదనపు భద్రత ఏర్పాటు చేశారు. 2వేలకు పైగా సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. డ్రోన్లు, బాడీ వార్న్ కెమెరాలతో నిఘా పెట్టారు. కీలక రూట్లలో ఐదు కిలోమీటర్ల రేడియేషన్‌లో నో ఫ్లయింగ్ జోన్.. రెడ్ జోన్‌గా డిక్లేర్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పన్నెండు వేల మంది సిబ్బంది సేవలు వినియోగించుకోనున్నారు.

# హైదరాబాద్ చుట్టుపక్కల వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి





**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**శంషాబాద్,జూన్20(సూర్యరేఖ)** హైదరాబాద్ చుట్టుపక్కల వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పర్యటన ఉద్దేశమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వివరించారు.శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,సంబంధిత శాఖల సెక్రటరీలతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ. ఇటీవల కొన్ని గ్రామాలు ఓఆర్ఆర్ అవతలి వైపు,ఓఆర్ఆర్ పక్కన గల గ్రామాలు,జిహెచ్ఎంసిలో విలీనమైనందున ఆయా గ్రామాల మౌలిక సదుపాయాలు ఏమేరకు అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకోవటానికి ఈ మున్సిపాలిటీని సందర్శిస్తున్నానని ముందుగా నేడు శంషాబాద్ మున్సిపాలిటీని సందర్శిస్తున్నట్లు తెలిపారు. త్రాగునీటి సౌకర్యం సమీక్షించగా దానిపై జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ...కొత్తగా ఏర్పడిన కాలనీలలో పైప్ లైన్లను వేయాలని అందుకు సంబంధించిన ఎస్టిమేట్లను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగిందని,జిల్లాలో ఎక్కడ తాగునీటి కొరత లేకుండా కావలసిన నిధులను గ్రామపంచాయతీలకు మునిసిపాలిటీల కు విడుదల చేస్తున్నట్లు వివరించారు.తదుపరి ముఖ్య కార్యదర్శి పన్ను వసూళ్లలో ఈ సంవత్సరము 23 శాతం అతి తక్కువగా చేయడంపై లక్ష్యాలను అధిగమించాలని,కొత్త ఇండ్ల అసెస్మెంట్లను చేయించి మున్సిపాలిటీల ఆదాయం పెంచాలని అధికారులకు సూచించారు.పారిశుద్ధం నిర్వహణ ఏ విధంగా ఉందని,ప్రజల నుండి సమస్యలు రాకుండా చూడాలని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వాటి పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ పరిధిలో విద్యుత్ దీపాలు వార్డుల్లో నాలాల శుభ్రత తదితర అంశాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పని చేయాలని అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచించారు.అనంతరం కోత్వాల్ గూడలో నిర్మాణంలో ఉన్న హెచ్ఎండిఏ ఎకో పార్కును సందర్శించి అక్కడి పక్షుల పార్కులోని వివిధ దేశాల పక్షులు,గార్డెనింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని నిర్వాహకులకు తెలియజేశారు. తదుపరి రాజేంద్రనగర్ బుద్వేల్ లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు.ఈ పర్యటనలో రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇలంబర్తి హెచ్ఎండిఎ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్,జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,ఆర్డిఓ వెంకట్ రెడ్డి,పీడి హౌసింగ్ నాయక్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని నమ్మి ప్రజలు మోసపోయారు

**ప్రజా సమస్యలు గాలికి..ఎమ్మెల్యే విహారయాత్ర**

**రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి..**

**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్లలో ఎక్కడి సమస్యలు అక్కడే..**

**రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ ప్రజల ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు..**

**కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారులు సైతం పనిచేయడం లేదు..**

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,జూన్20(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి కల్లబొల్లి మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించినందుకు తలదించుకోవాల్సి వస్తుందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.శుక్రవారం ఆయన బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రగల్బాలు పలికి ఇచ్చిన ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చకపోవడంతో రాష్ట్ర ప్రజలు తీరా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎంతో సుఖసంతోషాలతో ఉన్నారని ఆయన గుర్తు చేశారు.రైతుబంధు,రైతు బీమా,నిరంతర విద్యుత్తు సరఫరా వృద్ధులు వికలాంగులు,వితంతువులకు పింఛన్లు,నూతన రేషన్ కార్డులు,కెసిఆర్ కిట్టు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ కే చెందుతుందన్నారు.కోట్లాది రూపాయలను వెచ్చించి కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టును నిర్మించిన ఘనుడు కేసీఆర్ అని ఆయన అన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన కొనసాగించే అవగాహన లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కనీసం రైతులకు ప్రజలకు కోతలులేని విద్యుత్తును సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక రాష్ట్రాన్ని ఏం పాలిస్తుందని ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రజలకు నచ్చిన ప్రజలు మెచ్చిన పాలన తిరిగి రావాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అది సాధ్యమని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో పరిపాలన చేత కాదని ఇప్పటికే చేతులెత్తేసరని స్పష్టం చేశారు.మహిళలు అడగకుండానే ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితిని తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి సర్కారుకు ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుందని,రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ ప్రజల ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గల ఐదు డివిజన్లలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అపరిశుభ్రత వాతావరణంలో ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో అధికారులు సైతం పనిచేయడం లేదని ఆయన దుయ్యబట్టారు.కార్పొరేట్,ఎమ్మెల్యే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో బిజెపి కాంగ్రెస్ పార్టీలకి బుద్ధి చెప్పడమే ప్రజల లక్ష్యంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుంటే బిజెపి కాంగ్రెస్ పార్టీలు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నా ప్రజా సమస్యలతో తమకేమి సంబంధం అన్న విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా,రాఘవేంద్ర యాదవ్,రాము యాదవ్,రాజేష్ యాదవ్,ఎడ్ల కాడి సూర్యం భూదేవి అరుణ రెడ్డి,మైసి రెడ్డి,భగవాన్ దాస్ భాస్కర్,చిరంజీవి,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**రామాయంపేట,జూన్20(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద రామాయంపేట పట్టణంలోని ఆరవ వార్డుకు చెందిన కస్తూరి రజిత మల్లన్న దేవాలయం వద్ద ఉన్న తమ ప్లాటులో భూమి పూజ చేయడం జరిగింది.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేయడం ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్,మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి,సుందర్ సింగ్,అధ్యక్షులు అల్లాడి వెంకటేష్,ఐదవ వార్డు అధ్యక్షులు రేవెల్లి వినయ్ సాగర్,చింతల స్వామి,పోచమ్మల గణేష్,ప్రసన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి,రాంనగర్లో గ్యాస్ లీక్



**బెల్లంపల్లి,జూన్20 (సూర్య రేఖ)** బెల్లంపల్లి రామ్ నగర్ లో ప్రమాదవ శాత్తు గ్యాస్ లీకై ఇంట్లో ఉన్న వస్తువుల న్నీ కాలిపోయాయని ఇంటి యజమాని తెలిపారు.గ్యాస్ ప్రమాదం వల్ల మనుష లకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఇంట్లో ఉన్న వస్తువులు మాత్రమే కాలిపోయాయని వాపోయారు.ప్రభుత్వం తమకు న్యాయం చేయాలి,సంపాదించిన సంపాదన ఒక్క నిమిషంలో గ్యాస్ కు హారతి అయిపోయిందని ప్రభుత్వమే మాకు ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.గ్యాస్ ప్రమాదం తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది,పోలీస్ వారు ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఆర్ ఐ వెంటనే వచ్చి మంటలు ఆర్పి పంచదామా చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నియోజకవర్గం:- బెల్లంపల్లి,రాంనగర్లో గ్యాస్ లీక్



**బెల్లంపల్లి,జూన్20(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణ రామ్ నగర్ లో శుక్రవారం ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై ఇంట్లో ఉన్న వస్తువులన్నీ కాలిపోయాయని ఇంటి యజమాని తెలిపారు.గ్యాస్ ప్రమాదం వల్ల మనుషులకు ఎలాంటి ప్రమాదం ప్రాణనష్టం జరగలేదని ఇంట్లో ఉన్న వస్తువులు మాత్రమే కాలిపోయాయని తెలియజేశారు.ప్రభుత్వం తమకు న్యాయం చేయాలి,ఇంట్లో ఉన్న సామాన్లన్నీ ఒక్క నిమిషంలో గ్యాస్ కు హారతి అయిపోయిందని ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.గ్యాస్ ప్రమాదం తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీస్ వారు ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఆర్ఐ వెంటనే స్పందించి వచ్చి మంటలు ఆర్పి పంచనమా చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 'కరుప్పు' అంటూ వస్తున్న సూర్య.. టైటిల్ ఫస్ట్ లుక్ రిలీజ్

తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటులలో కథానాయకుడు సూర్య ఒకరు. ఆయన నటించిన ప్రతి సినిమా ఇక్కడ కూడా విడుదలవుతుంది. అంతేకాదు, వైవిధ్యానికి పెద్ద పీట వేస్తూ ఆసక్తికర చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు. ఇప్పటికే తెలుగు దర్శకుడు వెంకి అట్లూరితో సినిమా చేస్తున్న సూర్య తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. సూర్య 45గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమాకు కరుప్పు (నలుపు) అనే టైటిల్ పెట్టినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ మూవీకి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు.



# 'పెద్ది'లో రామ్ బుజ్జిగా దివ్యేందు..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో 'మీర్జాపూర్' వెబ్‌సిరీస్ ఫేమ్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. గురువారం మేకర్స్ ఆయనకి బర్త్ డే విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో రామ్ బుజ్జి అనే ఆసక్తికరమైన క్యారెక్టర్‌లో ఆయన కనిపించబోతున్నారు. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన దివ్యేందు పోస్టర్ అదిరిపోయింది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మాసీవ్ సెట్లో హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో ఓ భారీ ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తున్నారు. ఈ మైండ్- బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





# ఓటీటీకి పూరి జగన్నాథ్ తమ్ముడి సినిమా..

దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు శ్రీరామ్ శంకర్ హీరోగా నటించిన చిత్రం ఒక పథకం ప్రకారం. ఈ ఏడాదిలో ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమాకు మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో వచ్చిన ఈ సినిమాలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. తాజాగా ఈ సినిమా ఓటీటీకి వచ్చేసింది. రిలీజైన ఐదు నెలల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ రోజు నుంచే సన్ నెక్స్ట్‌లో అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమా క్లైమాక్స్ యాక్షన్ సీన్ కోసం 25 డాగ్స్‌తో ఫైట్ సీన్ తెరకెక్కించారు. కాగా.. హీరో సాయిరాం శంకర్ 143, బంపర్ ఆఫర్ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా గ్యాప్ ఇచ్చిన ఈ ఏడాది ఒక పథకం ప్రకారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ కథ మొత్తం 2014 విశాఖపట్నంలో జరుగుతూ ఉంటుంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధార్థ నీలకంఠ (సాయిరాం శంకర్) భార్య సీత (ఆషిమా నర్వాల్) షాపింగ్ కి వెళ్లగా అక్కడ భార్య మిస్ అవుతుంది. ఆమె ఏమైందో తెలియక ఇబ్బంది పడుతున్న సిద్ధార్థ డ్రగ్స్‌కు బానిస అవుతాడు. అయితే సిద్ధార్థతో కలిసి డ్రగ్స్ తీసుకునే దివ్య(భాను శ్రీ) అనూహ్యంగా దారుణమైన స్థితిలో హత్యకు గురవుతుంది. ఈ కేసు విచారణలో ఏసిపి రఘురాం(సముద్రఖని), సిద్ధార్థ ఈ మర్డర్ చేశాడని భావించి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెడితే డ్రగ్స్ కేసు కారణంగా సస్పెండ్ కావడంతో ఆ స్థానంలో ప్రాసిక్యూటర్‌గా రావాలని ప్రయత్నించే చినబాబు (కళాభవన్ మణి) కూడా సిద్ధార్థని ఇరికించే ప్రయత్నం చేస్తాడు. అయితే తాను స్వతహాగా లాయర్ కావడంతో తాను హత్య చేయలేదని నిరూపించుకునే ప్రయత్నం చేస్తాడు సిద్ధార్థ్. తర్వాత ఇదే క్రమంలో అనేక హత్యలు జరుగుతున్నాయని తెలుసుకుని అసలు ఈ హత్యలకు కారణం ఎవరు అని తెలుసుకునే ప్రయత్నం చేస్తాడు.



# బికినీలో రమ్య పసుపులేటి అందాల జాతర..



## సిటీలో 'అనంత పద్మనాభ స్వామి' సెట్..

# పాట కోసమే పది కోట్లు!

'పెదకాపు' చిత్రం ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'నాగబంధం'. 'ది సీక్రెట్ ట్రెజర్' అన్నది ట్యాగ్‌లైన్. నిర్మాత అభిషేక్ నామా ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. నభా నటేశ్, ఐశ్వర్యా మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పణలో ఎన్ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్‌పై కిశోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ సినిమా కోసం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కేరళ అనంత పద్మనాభ స్వామి టెంపుల్ సెట్‌లో పాట చిత్రీకరణ జరుగుతోంది. "ఈ పాటలో విరాట్ కర్ణతో పాటు 5000 మంది నృత్య కళాకారులు పాల్గొంటున్నారు. బాలీవుడ్ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య పర్యవేక్షణలో ఈ పాటను చిత్రీకరిస్తున్నాం. ఈ ఒక్క ఎపిసోడ్‌కే రూ. 10 కోట్లు బడ్జెట్ కేటాయించాం. ఈ అద్భుతమైన సీక్వెన్స్ ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది" అని చిత్రయూనిట్ పేర్కొంది. జగపతిబాబు, జయప్రకాశ్, మురళీ శర్మ, బీఎస్ అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్ ఎస్, సంగీతం: అభే.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,